




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 13 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 335 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో రెస్క్యూ ఆపరేషన్



## 11 రోజుల పాటు..
# అసెంబ్లీ సమావేశాలు..



-బీఏసీలో నిర్ణయం

-తెలంగాణ అసెంబ్లీ పనిదినాలపై షెడ్యూల్ ఖరారు.

- పదకొండు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ బీఏసీ సమావేశం ముగిసింది. అసెంబ్లీ పనిదినాలపై సమావేశంలో చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. ఈనెల 19న బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. రేపు (గురువారం) గవర్నర్ ప్రసంగానికి

## ప్రజలే కేంద్రంగా పాలన
# కొనసాగుతోంది
### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



## గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే



**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్)** అసెంబ్లీ తొలి రోజున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అభ్యంతరం వ్యక్తం చేశారు. అయన ప్రసంగానికి అడ్డు తగిలారు. తొలుత సంపూర్ణ రైతు రుణమాఫీ

## తెలంగాణ ఉద్యమానికి పునాదులు
# నిరుద్యోగులే

-రాష్ట్ర సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర

-కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్)** నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిందని, రాష్ట్ర సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను చెప్పినట్లు సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు

## కేటీఆర్ కేసుపై తెలంగాణ
# హైకోర్టు విచారణ

**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్)** మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్?పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. కేటీఆర్ గతేడాది తన అనుచరులతో కలిసి అనుమతులు లేకుండా మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించారని, అలాగే డ్రోన్ ఎగరవేశారంటూ కేటీఆర్ సహా మరికొంతమందిపై కేసులు నమోదు అయ్యాయి. అయితే, ఇవాళ (బుధవారం) విచారణ సందర్భంగా.. ఎలాంటి ఆధారాలూ లేకుండా మహదేవ్?పూర్ పోలీసులు కేటీఆర్?పై కేసు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. డ్రోన్ ఎగురవేశారని అనడానికి ఎలాంటి సాక్ష్యాలూ లేవని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్దేశపూర్వకంగానే కేసు పెట్టినట్లు అర్థం అవుతోందని అన్నారు.




## సమస్యను మనదిగా
# భావించాలి
### హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



## తమిళనాడులోనూ ఢిల్లీ తరహా లిక్కర్ స్కామ్..

**తమిళనాడు, మార్చి 12 (అక్షరం న్యూస్)** గత రెండేళ్లుగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ అంశం రాజకీయంగా ఎలాంటి మార్పులు తీసుకువచ్చిందో చూశాం.. ఢిల్లీ సీఎం సహా పలువురు ఎంపీ, ఎమ్మెల్సీలు సైతం ఈ కేసులో ఇన్వాల్వ్ అయ్యారన్న ఆరోపణలతో అరెస్ట్ అయ్యి నెలల తరబడి జైలులో ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు కూడా చోటు చేసుకున్నాయి. తాజాగా తమిళనాడులో కూడా లిక్కర్ స్కామ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే అనుమానంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ చేస్తున్న సోదాల్లో దిమ్మతిరిగే నిజాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. లిక్కర్ అమ్మకాలు,



## 14న మద్యం
# షాపులు బంద్ !



**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా మార్చి 14న మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. 14వ తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు బంద్ చేయనున్నారు. మద్యం సేవించిన బహిరంగ ప్రదేశాల్లో గొడవకు సృష్టిస్తే.. సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని



## భారత్-మారిషస్ మధ్య
# కీలక ఒప్పందాలు..
### 8 ఒప్పందాలపై మోదీ, రామ్ గులామ్ సంతకాలు

## తెలంగాణ ఉద్యమానికి పునాదులు

# నిరుద్యోగులే

ఎంపికైన 1,532 మందికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందనలు తెలిపారు. కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలన్నారు.
"కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50వేలకు పైగా నియామకాలు చేపట్టాం. ఉద్యోగ నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లు విప్పుతూ సమస్యలు పరిష్కరించాం. గతంలో సంతలో సరకులా ప్రశ్నపత్రాలు అమ్మారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని పెద్దలు చెప్పారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 36. 7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా? ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ.25 వేల వరకు ఖర్చవుతుంటే.. ప్రభుత్వ బడుల్లో రూ. లక్ష వరకు ఖర్చవుతోంది. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలి. గతంలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురైంది. విద్యాశాఖను ప్రక్షాళన చేసి ప్రభుత్వం అండగా ఉంది. విద్యకు ప్రాధాన్యం ఇచ్చి విద్యాశాఖకు రూ.21,650 కోట్లు కేటాయించాం" అని సీఎం వివరించారు.

రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు సీఎం. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు.

55 రోజుల్లోనే 11వేల టీచర్ పోస్టులు..

తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌తో ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు పోటీ పడట్లేదని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించాల్సింది ప్రభుత్వం, ఉపాధ్యాయులే అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని%ొ% ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు.

క్రీడల్లో రాణించాలి..
విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు.

అన్నీ అప్పులు.. తప్పులే...
కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్టెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే%ొ% దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్ధాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## 11 రోజుల పాటు..

# అసెంబ్లీ సమావేశాలు..

ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హెూలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు.

18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరగనుంది. 19న బడ్జెట్‌ను శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. 21న బడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

మా విజ్ఞప్తికి ఓకే చెప్పారు: హరీష్

కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు.

అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళు ్ళ తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారురు. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో రెస్క్యూ ఆపరేషన్

అమ్రాబాద్, : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను బుధవారం ఉదయం ప్రమాద ప్రదేశానికి తీసుకెళ్లారు. రోబో ద్వారా టన్నెల్ లోపల ఉన్న శిథిలాలను తొలగించడం, భూమిని తవ్వడం, వంటి సహాయక చర్యలు చేపట్టనున్నారు. మనుషుల కన్నా 15 రెట్లు అత్యధిక సామర్థ్యంతో రోబో పనిచేయడం ప్రత్యేకత అని, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలను వేగంగా పూర్తి చేయడానికి ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థంగా ముందుకు తీసుకెళ్లడానికి రోబోలు ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

టన్నెల్ లోపల ఉన్న శిథిలాలు, మట్టి కుప్పలు, తేమ, ఆక్సిజన్ సమస్యలు వంటి అడ్డంకులను దృష్టిలో పెట్టుకొని రోబోలను రంగంలోకి దించినట్లు తెలిపారు. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా 40 హెచ్‌పీ పంపు సహాయంతో బురదను బయటికి పంపనున్నారు. ఈ రోబో గంటకు ఐదు వేలు క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, రోబోను పరిశీలించిన అనంతరం, అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో విజయ్, అక్షయ్ తమ బృందంతో కలసి లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశానికి వెళ్లారు. ప్రస్తుతం సహాయక చర్యల్లో 12 కేంద్ర, రాష్ట్ర సంస్థలకు చెందిన బృందాలు 24 గంటలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయి. మానవ సహాయక బృందాలకు అవసరమైన సామాగ్రి, నీరు, మెడికల్ సపోర్ట్, ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

19వ రోజుకు చేరిన సహాయక చర్యలు

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఏడుగురు ఆచూకీ కోసం బుధవారం నుంచి రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. మంగళవారం కమ్యూనికేషన్ రోబోను పంపించి పరిస్థితి అంచనా వేశారు. ఉదయం రోబోను లోపలకు పంపించారు. రెస్క్యూ ఆపరేషన్ 19వ రోజుకు చేరుకుంది. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. చికుక్కున ఏడుగురు ఆచూకీ కోసం విస్తృత చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్ లోపల ఉన్న ప్రమాదకర ప్రాంతాలను తవ్వేందుకు రోబోలను వినియోగించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## సమస్యను మనదిగా

# భావించాలి

**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్)**
ప్రజలు అనేక సమస్యలతో మన వద్దకు వస్తుంటారు.. వాటిని పరిష్కరించడం మన బాధ్యతగా ప్రభుత్వ ఉద్యోగులు మరీ ముఖ్యంగా అధికారులు భావించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారు అన్నారు. పౌర కేంద్రీకృత పాలనలో ప్రజావాణి, ప్రజాపాలన పాత్ర అనే అంశంపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ) లో బుధవారం జరిగిన ఒక్కరోజు చర్చా కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ ఏవీరంగనాథ్ పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు.ప్రజల సమస్యలన్నీ దాదాపు సంప్రదింపులతో.. సరైన సూచనలతో పరిష్కారం అవుతాయని.. కేవలం 20 శాతం మాత్రమే జఠిలంగా ఉంటాయన్నారు. అందుకే ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపీట వేశారని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రజాపాలన , ప్రజావాణికి ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిణి దివ్య దేవరాజన్ ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, వారికి అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.పరిపాలన విధానం ఎలా ఉంది, సమస్యలపై కింది స్థాయి అధికారుల స్పందన ఇలా.. ప్రజల పల్స్ తెలుసుకోడానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అందుకే హైడ్రా ప్రజావాణిని చాలా సీరియస్‌గా తీసుకుందని%ొ%. ప్రతి సోమవారం దీనిని ఒక ముఖ్యమైన కార్యక్రమంగా భావిస్తూ.. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హైడ్రా ప్రజావాణి నిర్వహిస్తున్న విధానం, పరిష్కరించబడిన సమస్యలు. ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

## భారత్-మారిషస్ మధ్య

# కీలక ఒప్పందాలు..

ప్రధాని మోదీ మారిషస్ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. మారిషస్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర రామ్ గులామ్‌తో కలిసి ఒప్పందాలపై సంతకాలు చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. భారత, మారిషస్ రిజర్వ్ బ్యాంక్‌లు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పాటు మారిషస్ పర్యటనకు వెళ్లారు. బుధవారం(మార్చి 12) ఆయన పర్యటనలో రెండు దేశాల మధ్య 8 ప్రధానాంశాలపై ఒప్పందం కుదరింది. ఆర్థిక నేరాలను అరికట్టడంపై ఇరుదేశాల మధ్య ప్రధానంగా ఒప్పందం కుదిరింది. దీంతో పాటు మరో 8 ఒప్పందాలపై కూడా సంతకాలు జరిగాయి. రక్షణ రంగంలో కూడా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది.

విధానం షరతులతో కూడిన సహాయం కంటే పరస్పర గౌరవం, స్థిరత్వం, సామర్థ్య నిర్మాణంపై దృష్టి పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, కనెక్టివిటీ ప్రాజెక్టులకు మద్దతు ఇస్తూ, బలమైన భాగస్వామిగా భారతదేశ ఉంటుందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. మారిషస్‌కు అన్ని రంగాల్లో భారత్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మోదీ. రక్షణ రంగమైనా , విద్యా రంగమైనా భారత్ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రెండు దేశాల మధ్య తరతరాల నుంచి సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు.

# 14న మద్యం షాపులు బంద్

సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు.హెూలీ సందర్భంగా పోలీసుల ఆంక్షలు..రోడ్డు మీద వెళ్లేవారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని%ొ% ఈ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీపీ అవినాష్ మహంతి హెచ్చరించారు. 14న ఉదయం 6 నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

## ప్రజలే కేంద్రంగా పాలన

# కొనసాగుతోంది

**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్)**
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ముందుగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు.

రైతులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతులకు అందిస్తున్నామని.. రైతు నేస్తం అమలు చేస్తున్నామని గవర్నర్ తన ప్రసంగంలో తెలిపారు.

# గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే

చేయాలని నినాదాలు చేశారు. గవర్నర్ ప్రసంగిస్తుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను తమ ప్రభుత్వం సాధించినట్లుగా గవర్నర్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పించడంపైనా మండిపడ్డారు. ప్రసంగంలో అన్ని అబద్ధాలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా, వరికి రూ.500 బోనస్ ఇవ్వలేదని నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన మధ్యే గవర్నర్ ప్రసంగాన్ని ముగించారు.

## కేటీఆర్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ

ఈ మేరకు నమోదైన ఎఫ్ఐఆర్?ను వెంటనే కొట్టివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే తెలంగాణ రాష్ట్రానికి మేడిగడ్డ ప్రాజెక్టు ఎంతో కీలకమని హైకోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. మేడిగట్ట బ్యారేజ్ నిషిద్ధ ప్రాంత జాబితాలో ఉందని, అనుమతి లేకుండా ప్రాజెక్ట వద్దకు వెళ్లి డ్రోన్ ఎగురవేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీని వల్ల డ్యాం భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని పీపీ చెప్పుకొచ్చారు. ఇరువర్గాల వాదనలూ విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేసింది.
కాగా, మేడిగడ్డ కుంగిపోవడంపై గతేడాది పెద్దఎత్తున రాజకీయ రగడ చెలరేగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో బీఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ గతేడాది జులై 16న మేడిగడ్డ సందర్శనకు వెళ్లారు. కాగా, అప్పుడే డ్యాం పరిస్థితిని తెలుసుకునేందుకు డ్రోన్ ఎగరవేశారంటూ కేటీఆర్?పై ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు మహదేవ్?పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# తమిళనాడులోనూ ఢిల్లీ తరహా లిక్కర్ స్కామ్..

అధికారిక లెక్కల్లో చూపని విక్రయాలకు సంబంధించి వందల కోట్ల రూపాయలు చేతులు మారినట్టు ప్రాథమికంగా అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది.తమిళనాడులో గత 20 సంవత్సరాలుగా మద్యం దుకాణాలు ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్(%ుూూహీూజ%) ద్వారా మద్యం షాపుల నిర్వహణ జరుగుతుంటాయి. గత కొన్ని ఏళ్లుగా తాస్మాక్ ఆధ్వర్యంలో జరిగే మద్యం క్రయ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నట్టు ఆరోపణలు వచ్చాయి. రాజకీయ నాయకులకు చెందిన డిస్టలరీస్ నుంచి షాపులకు మద్యం సరఫరా చేసి, వాటిని ప్రభుత్వ లెక్కల్లో చూపకుండా ఆ ఆదాయాన్ని డిస్టలరీస్ యజమానులు ప్రజాప్రతినిధులు అలాగే కొందరు అధికారులు కలిసి పంచుకుంటున్నట్టు అభియోగాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇటీవల డీఎంకే కీలక నేత విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ టార్గెట్‌గా ఐటీ,ఈడీ సోదాలు జరిగాయి. సెంథిల్ బాలాజీని ఈడీ అధికారులు అరెస్టు చేశారు. ఇటీవలే బాలాజీ బెయిల్‌పై విడుదలై బయటకు వచ్చారు. అయితే మరోసారి మార్చి 6వ తేదీ నుంచి తమిళనాడులో సెంథిల్ బాలాజీ, అలాగే మద్యం అమ్మకాల్లో అక్రమాలు జరిగాయంటూ %ుూూహీూజ% కేంద్ర కార్యాలయంతో పాటు పలు డిస్టలరీస్ పైనా ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని 40 లక్షల రూపాయల నగదును సీజ్ చేశారు. అలాగే మద్యం విక్రయాల్లో అక్రమాలు జరిగాయన్న అనుమానానికి సంబంధించి కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మద్యం విక్రయాలకు సంబంధించి మద్యం సరఫరా చేస్తున్న డిస్టలరీస్ యజమానులు డిఎంకెలో కీలక నేతలుగా మాజీ మంత్రులుగా ఎంపీలుగా ఉన్న విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన ధరలతో పోల్చితే నేరుగా షాపులకు మద్యం పంపించినట్లు ఈడీ గుర్తించింది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వానికి అధికారికంగా విక్రయించడం కంటే ఎక్కువగా ఉండడంతో ఈ తరహా అక్రమాలు జరుగుతున్నట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో మద్యం అక్రమంగా విక్రయాల ద్వారా సుమారు 1000 కోట్ల రూపాయలు లంచంగా డిస్టలరీస్ వ్యాపారులు మొట్ట చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఇంత మొత్తం ఎవరికీ చేరింది? ఇందులో ఎవరు కీలకంగా వ్యవహరించారు? అన్న అంశంపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. మద్యం అక్రమాలపై ఈడి మరింత లోతుగా విచారణ జరిపిన తర్వాత ఢిల్లీ తరహాలో ఇక్కడ కూడా అరెస్టలు తప్పవని రాజకీయంగా జరుగుతున్న చర్చ.

## మహిళా జర్నలిస్టుకు 14 రోజుల రిమాండ్..

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మహిళా జర్నలిస్ట్ రేవతికి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రేవతితోపాటు బండి సంధ్యను పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారు. వారిద్దరికీ ఈనెల 26 వరకూ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.విచారణ సందర్భంగా రేవతి రిమాండ్?ను రిజక్ట్ చేయాలని ఆమె తరఫు న్యాయవాదులు కోర్టును కోరారు. అయితే ఉద్దేశపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించారని, ఆ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేశారంటూ న్యాయమూర్తి దృష్టికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీసుకెళ్లారు. రేవతిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాదనలు వినిపించారు. పీపీ వాదనలకు ఏకీభవించిన న్యాయస్థానం రేవతితోపాటు బండి సంధ్య రిమాండ్ విధించింది. ఈ మేరకు వారిద్దరినీ జైలుకు తరలించారు.
అసలేం జరిగిందంటే..
సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచిన కేసులో సీనియర్ మహిళా జర్నలిస్టు రేవతిని పోలీసులు అరెస్టు చేశారు. ఇవాళ (బుధవారం) తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో రేవతి ఇంటికి వెళ్లిన 12 మంది పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో రేవతి ఫోన్, ఆమె భర్త, దర్శకుడు చైతన్య దంతులూరి ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆమెకు చెందిన పల్స్ యూట్యూబ్ ఆఫీస్‌ను సైతం పోలీసులు సీజ్ చేశారు. రైతు బంధు రావట్లేదని ఓ రైతు మాట్లాడిన వీడియోను ప్రసారం చేస్తూ ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నమోదైన కేసులో ఆమెను అరెస్టు చేశారు.

కేటీఆర్ ఫైర్..
సీనియర్ మహిళా జర్నలిస్టు రేవతి అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. ఉదయం 5 గంటలకు ఇంటిపై దాడి చేసి జర్నలిస్టును అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఎమర్జెన్సీ తరహా పాలనకు ఈ ఘటనే నిదర్శనమంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. మరో యువ జర్నలిస్టు తన్వి యాదవ్‌ను సైతం అరెస్టు చేయడంపైనా ఆగ్రహించారు. కాంగ్రెస్ సర్కారులో ఓ రైతు తాను ఎదుర్కొంటున్న కష్టాలను చెబితే.. ఆ వీడియోను పోస్టు చేసిన జర్నలిస్టులను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ నిర్బంధ పాలనకు పరాకాష్టని మండిపడ్డారు కేటీఆర్. ప్రజా పాలనలో మీడియాకు స్వేచ్ఛ అనేదే లేకుండా పోయిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ చెబుతున్న రాజ్యాంగబద్ధ పాలన ఇదేనా? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మీడియా, సోషల్ మీడియా గొంతుకలపై చేస్తున్న దాడులు, అక్రమ కేసులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

# ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**









**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 12 (అక్షరంన్యూస్)**

ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వరద వచ్చినప్పుడు చూసుకుందామని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. గతంలో వచ్చిన పరిస్థితి మరోసారి ఖమ్మం నగరానికి రాకూడదని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కష్టాలు ఉన్నా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా దేశంలో అత్యధికంగా పట్టణీకరణ జరుగుతుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రశాంతమైన ఖమ్మం నగరం తయారు చేస్తున్నామని, శాంతి భద్రతలు పకడ్బందీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ న్యాయబద్ధమైన పద్ధతులలో తొలగించాలని మంత్రి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద కలెక్టర్ ద్వారా సహాయం అందించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్ కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు.

రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇక్కడ పని చేయాలని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. రోడ్ల పైకి వేస్తున్న ర్యాంపులను కూడా పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఆర్డిఓ కార్యాలయ రోడ్డు డివైడర్ తొలగిస్తేనే సంతోషించారని అన్నారు.

ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులను ఎక్కడ ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు గురి చేయవద్దని , పనులలో ఆటంకం కలిగించవద్దని అన్నారు. ప్రభుత్వ భూములలో జెండాలు పాతడం ఆపేయాలని, పేదలకు కలెక్టర్ ద్వారా అర్హత మేరకు భూ పంపిణీ చేస్తామని అన్నారు. రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అన్నారు. క్రమపద్దతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఖమ్మం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు.

మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు ఉండకూడదని, పట్టణం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రజల మధ్య కష్ట పడితేనే ఫలితం లభిస్తుందని అన్నారు. మనకు ఉన్న పదవులు శాశ్వతం కాదని, మనం చేసిన పని మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రపంచంలో వచ్చే మార్పులపై మనం దృష్టి పెట్టాలని, రెండు సంవత్సరాల క్రితం దేశంలో పట్టణీకరణ కారణంగా అర్బన్ జనాభా పెరిగిందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి తుమ్మలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులను ఉపయోగిస్తూ ఖమ్మం నగరంలో త్రాగునీరు వస్తుందా, పారిశుధ్య పనులు రెగ్యులర్ గా జరుగుతున్నాయా, ప్రజల కష్టాలను తీర్చేందుకు అధికారులు ఫీల్డ్ లెవల్లో ఉన్నారా లేదా అని మంత్రి నిరంతరం సమీక్షిస్తూనే ఉంటారని కలెక్టర్ తెలిపారు.

దూర దృష్టితో పనిచేస్తేనే ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు పేరు వస్తుందని అన్నారు. వరదల సమయంలో ప్రజలను కాపాడేందుకు పగలు, రాత్రి కష్టం చేశామని, రెండు రోజులలో నష్ట పరిహారం కూడా అందించామని అన్నారు. రాబోయే రోజులలో వరదలు వచ్చినప్పుడు నష్టాన్ని, వరద ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఖమ్మం లాంటి చిన్న నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వచ్చిందంటే మంత్రి కృషి ఎంతో ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయని, ఆసుపత్రి బిల్లులు తగ్గుతాయని అన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలగకుండా వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొంతకాలం మనకు కష్టం ఉన్నా భవిష్యత్తు తరాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో బాగు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ఉన్న విధంగా భవిష్యత్తులో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ద్వారా దేశంలోనే పెద్ద నగరాలతో మన ఖమ్మం పోటీ పడుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, పర్యాటకంగా అన్ని రకాలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో వరదల వల్ల వచ్చిన దుస్థితులు మరోసారి రాకుండా కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టామని అన్నారు. రఘునాధపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి ఉగాది నాటికి పనులు పూర్తి చేసేలా మంత్రి తుమ్మల పర్యవేక్షిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలోనే ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. కృష్ణా, గోదావరి నదులను సీతారామ ప్రాజెక్టు ద్వారా లింక్ చేసి ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించిన భగీరధుడు తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. పూణే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగు పడిందని అన్నారు. ప్రజల సహకారంతో పూణే కంటే మెరుగ్గా ఖమ్మం నగరాన్ని అందంగా తయారు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిదిన్నర కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను 250 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆక్రమణలను తొలగింపుకు సర్వే చేస్తున్నామని, ఆక్రమణల తొలగింపులో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు మురళీ, ఆళ్ల నిరోష, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి ..

**సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 12 (అక్షరంన్యూస్ )**





తల్లాడ మండలం అన్నారుగూడెం లో కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఆరు పథకాలను అమలు చేయాలని కోరుతూ ఇంటింటి కరపత్రం పంచి అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ ఆరు పథకాలు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మఇల్లు ఇస్తామని రేషన్ కార్డులు ఇస్తామని రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని భూమిలేని పేదలందరికీ కల్పిస్తామని 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరికీ స్కూటీని అందజేస్తామని ?4,000 పెన్షన్ అందిస్తామని గ్యారంటీగా వంద రోజుల్లో అమలుచేస్తామని వాగ్దానం చేసి నేటికి 450 రోజులైనా అమలు చేయకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని గ్యారంటీకి గ్యారెంటీ లేకుండా చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో అర్హులైన ప్రజలందరినీ సమీకరించి పథకాలు అమరయ్యే వరకు ఎర్రజెండా సిపిఎం ఆధ్వర్యంలో పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు పార్టీ శాఖ కార్యదర్శి పులి వెంకట నరసయ్య ముచ్చింతల చెన్నయ్య ముచ్చింతల కోటమ్మ అమరలపూడి భవాని తుల్లూరి కృష్ణయ్య తుమ్మలపల్లి వెంకటయ్య పాష ఎస్కే షరీఫ్ పడాల సత్యం షేక్ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## అయిల్ ఫామ్ సాగుపై రైతు విజ్ఞాన యాత్ర




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 12:**

రైతులకు అయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించేందుకు నాబార్డు సహకారంతోన సహాయ సోషల్ సర్వీస్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని భాంజీపేట, కంచనపల్లి గ్రామాలకు చెందిన 25 మంది రైతులు బాంజీపేట గ్రామం నుండి బస్సులో బుధవారం విజ్ఞాన యాత్రకు బయలుదేరారు. విజ్ఞాన యాత్ర బస్సును మండల రైతు కో-ఆర్డినేటర్ గొరిగె రవి ప్రారంభించారు. రైతు విజ్ఞాన యాత్రలో భాగంగా రైతులు ఆశ్వరావుపేట వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని అప్పారావుపేట, నారావారిగూడెం, దమ్మపేట గ్రామాలలో గల అయిల్పామ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు, నర్సరీలను సందర్శించి అయిల్పామ్ సాగుకు సంబంధించిన మెళుకువలు, తదితర అంశాలను తెలుసుకుంటారు. కార్యక్రమంలో అయిల్పామ్ ఆఫీసర్ పి.ప్రశాంత్, ప్లాంట్ మానిటరింగ్ ఆఫీసర్ మహర్షి, సహాయ సంస్థ కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కోడూరు గ్రామ కాంగ్రేస్ యూత్ అధ్యక్షుడు దాసరి హరీష్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ) మార్చి 12 :**



మండలంలోని కోడూరు గ్రామ కాంగ్రేస్ పార్టీ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రేస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా దాసరి హరీష్ నియామకం అయ్యారు. ఉపాధ్యక్షులు గా బండ సురేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బండ నాగరాజు, బాష్పాక మణికుమార్ , తాళ్లపల్లి దుర్గ ప్రసాద్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఈనెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున యూత్ నాయకులు పెద్దఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతులు ఏర్పాటు..**

**పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 12 (అక్షరంన్యూస్)**

మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్వీచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులను పంపించి ప్రతిపాదనలు సిద్ధం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.





## నవోదయ ఫోటో స్టూడియో గూడూరు శ్యామ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రెస్ ఫోటో గ్రాఫర్ గూడూరు శ్యామ్ ( నవోదయ ఫోటో స్టూడియో) గారి భార్య సుశీల పరమపదించిన విషయం తెలిసిందే ఇటీవలే వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మా ఎంఎల్ఏ రాజ్ ఠాగూర్ మఖా?న్ సింగ్ వారి దశ దిన కర్మ రేపు ఉన్నందున వారికి కార్యక్రమ కర్చులకై తన వంతుగా 10,000 రూపాయలు ఆర్థికసాయం చేయడం జరిగింది ఎంఎల్ఏ గారు అసెంబ్లీ సమావేశంలో ఉన్నందున అట్టి రూపాయలు కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మరియు గట్ల రమేష్ వారి ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దివిజన్ అధ్యక్షులు దశరదం నాగరాజు పంజ శ్రీను ఇండ్ల ఓదెలు లు పాల్గొన్నారు



# దేశంలోనే ఇంకుడు గుంతల నిర్మాణాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉండాలి







**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**స్వయంగా ఇంకుడు గుంతను తవ్విన కలెక్టర్**

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 12 (అక్షరం న్యూస్)**

జల సంచయ్ జన్ భగీదారి క్యాచ్ ద రైన్ అమలులో భాగంగా దేశంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలపటమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం హమాలీ కాలనీలో జల సంచయ్ జన్ భగీ దారి అమలులో భాగంగా కలెక్టర్ స్వయంగా ఇంకుడు గుంతల నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎలా నిర్మించాలి అని పరిశీలించారు. దీనిలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఇంకుడు గుంత ను త్రవ్వారు. స్థానికంగా ఉన్న యువకులతో మమేకమై వారితో కలిసి ఇంకుడు గుంటల నిర్మాణాన్ని కలెక్టర్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన భూగర్భ జలాలను అభివృద్ధి పరచడానికి ఇంకుడు గుంతల ఆవశ్యకతను యువకులకు వివరించారు. 1ఐ1 ఇంకుడు గుంత తవ్వకానికి గంటన్నర సమయం మాత్రమే పట్టిందని, యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని, భవిష్యత్తు కాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా రంగ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 12 (అక్షరం న్యూస్)**

ఈ ఆర్థిక సంవత్సర ముగింపులోగా ప్రాధాన్యతా రంగ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన 2024-25 ఆర్థిక సంవత్సర మూడవ త్రైమాసిక డిసిసి, డిఎల్ ఆర్సి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారా ఆర్థిక సంవత్సర ముగింపులోగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకుంటూ, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా, రైతులకు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆదాయం పెంచే విధంగా వివిధ ప్రణాళికలతో జిల్లా యంత్రాంగం ముందుకు వెళ్తోందనీ, బ్యాంక్ అధికారులు అర్హత కలిగిన వారికి రుణాలు సకాలంలో ఇవ్వడం ద్వారా లక్ష్యాలు సాధించవచ్చు అన్నారు. వార్షిక ఋణ ప్రణాళిక (ఏసిపి) కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలు మొదలైనవాటిని సమీక్షించారు. రాబోవు 2025-26 ఆర్థిక సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ %ళి%పిఎల్పి%ఠి%ని సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక మరియు ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. దీని ఆధారంగా, జిల్లాలోని లీడ్ బ్యాంక్ వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ (ఏసిపి)ని సిద్ధం చేస్తుంది. నాబార్డ్ పి ఎల్ పి ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు:

పంట ఉత్పత్తి, నిర్వహణ మరియు మార్కెటింగ్ కోసం రూ.2284.12 కోట్లు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ లోన్ రూ.1362.50 కోట్లు, వ్యవసాయం మౌలిక సదుపాయాలు కోసం రూ.31.40 కోట్లు, అనుబంధ కార్యకలాపాలు కోసం రూ.159.96 కోట్లు




మరియు సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ) కోసం రూ. 847.80 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగ రుణాలు రంగాలు విద్య హౌసింగ్ సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెన్యూవబుల్ ఎనర్జీ మొదలైనవి కోసం రూ. 198.19 కోట్లు సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ. 4883.98 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసింది. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్.డిఏ విద్యా చందన, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఎల్.డి.ఓ. సాయి చరణ్ రెడ్డి, ఎల్డిఎం రామిరెడ్డి ,బ్యాంక్ అధికారులు, పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎస్పీ రోహిత్ రాజు**

**రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ వాహనదారులకు అవగాహన కల్పించాలి**

**జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు**





**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 12 (అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గల కాన్ఫరెన్స్ హాలు లో అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా గత నెలలో వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు. రాబోయే నెలలో జరగనున్న భద్రాచలం శ్రీరామనవమి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బి డిఎస్పీ మల్లయ్య స్వామీ, డీసిఆర్బి సీఐ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ సీఐ నాగరాజు రెడ్డి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**పిల్లల అనాధ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.**







**భద్రాద్రి కొత్తగూడెం / అశ్వరావుపేట / మార్చ్ 12/ అక్షరం లీగల్ న్యూస్ -:**

వినాయకపురం, అశ్వరావుపేట మండలంలో ఉన్న అనాధ పిల్లల ఆశ్రమాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన అనాధ పిల్లలకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. రిజిస్టర్స్ సరిగా ఉండకపోవడం ఆశ్రమం పరిసరాలు సౌచాలయాలు సరిగా లేకపోవడం పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ధనుష్కోటి పాల్గొన్నారు.

## శ్రీ విశ్వేశ్వర స్వామి శివాలయ వైస్ చైర్మన్ కు సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 12 అక్షరం న్యూస్:**

మండలంలోని మల్యాల గ్రామంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి శివాలయం వైస్ చైర్మన్ గా బసవత్తుల జ్ఞానేంద్రచారి ఇటీవల ఎన్నికైన విషయం తెలిసిందే బుధవారం రాత్రి తన తోటి స్నేహితులు నూతన వైస్ చైర్మన్ గా ఎన్నికైనందున శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఇందులో మొదెం మునేష్, గాడబోయిన రాజేందర్, పిన్నింటి విష్ణువర్ధన్ రెడ్డి , ఒల్లమల్ల తరుణ్, అంబాల కుమార్,ఆరెల్లి శ్రీనివాస్ ఉన్నారు

## సమగ్ర వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 12 (అక్షరం న్యూస్)**

సమగ్ర వ్యవసాయం తోనే అధిక దిగుబడులు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం రామవరం లోని రైతు వేదికలో వాలంతరి, రాజేంద్రనగర్ హైదరాబాద్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బృందంతో ఏ ఈ ఓ లకు, రైతులకు నీటి నిర్వహణ, మట్టి, నీటి సంరక్షణ, యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని ఇందుకుగాను నీటి కుంటల నిర్మాణం, మునగ సాగు, ఆయిల్ ఫామ్, అజోల్ల పెంపకం, తిప్ప, కరక్కాయ వంటి ఔషధ మొక్కలను పుట్టగొడుగుల పెంపకం, తుల పెంపకం ద్వారా రైతులు అదనంగా ఆదాయం సంపాదించవచ్చని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని ఏఈఓ లను ఆదేశించారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి మరియు జిల్లాలోని వ్యవసాయకు సంబంధించిన ప్రస్తుత పంటల యొక్క సమస్యలు మరియు పరిష్కారాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు, వాలంతరీ డైరెక్టర్ విజయ గౌరీ, వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారావు వాలంతరీ ఏడిఏ సునీత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ఉన్న పల్లెలలో ఇసుక పాలసీ తీసుకొచ్చిందే బిఆర్ఎస్ పార్టీ



-ఇసుక రవాణా ఆపాలని ప్రయత్నం చేస్తే కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చింది బిఆర్ఎస్ నాయకులు కాదా..

- కావాలని మంత్రి పై విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు

- మండల కాంగ్రెస్ నాయకులు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 12 అక్షరం న్యూస్:**
ప్రశాంతంగా ఉన్న పల్లెలలో ఇసుక పాలసీను తీసుకువచ్చి అక్రమంగా ఇసుక రవాణా చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాదని రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం రామగిరి మండలం సింటినరీ కాలనీలోని స్థానిక శ్రీపాద భవన్ ఐఎన్టియుసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం కొంతమంది రామగిరి మండలంలోని బిఆర్ఎస్ నాయకులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ఉద్దేశించి మాట్లాడడం వారి అర్థం లేని ఆరోపణలుఅని కాంగ్రెస్ పార్టీ పరంగా తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. శ్రీధర్ బాబు గెలిచిన వెంటనే ఈ ప్రాంతంలో ఇసుక రవాణాను ఆపాలని ప్రయత్నం చేస్తే అప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇసుక క్వారీల లీజు ఓనర్లు కాంట్రాక్టర్లు కోర్టుకు వెళ్లి స్టే తీసుక రావడం నిజం కాదా ఆ స్టే తీసుకురావడంలో అందులో ఉన్న అప్పటి బిఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు ప్రమేయం లేదా కోర్టుకు వెళ్లి స్టే తీసుకోవడం నిజమా కాదా దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ప్రశాంతంగా ఉన్న పల్లెల్లోఆనాడు ఇసుక పాలసీలు తీసుకువచ్చి ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా చేసి ఎంతో మంది ప్రాణాలు పోవడానికి ఎంతో మంది కాళ్లు చేతులు పోయి మంచానికే పరిమితం కావడానికి కారణం ఆనాటి టిఆర్ఎస్ (బి ఆర్ స్) ఆ పార్టీ నాయకులు కాదా అన్నారు.అన్నాడు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు అక్రమ ఇసుక రవాణా వల్ల ఓవర్ లోడ్ ఇసుక వల్ల ఈ ప్రాంతానికి సంబంధించి ఎంతోమంది ప్రాణాలు కాళ్లు చేతులుకోల్పోతే ఆనాడు వాళ్లకు అండగా మన నాయకుడు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉండి వాళ్ళ కుటుంబాలకు న్యాయం కోసం రోడ్డెక్కి కొట్లాడితే మా మీద కేసులు పెట్టి మమ్ములను పోలీస్ స్టేషన్లో పెట్టింది ఆపై కేసులు వేసి కోర్టు చుట్టూ తిప్పింది మీరు కాదా

కావాలంటే నిజానిజాల కోసం ఆనాడు టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇసుక లారీల వల్లచనిపోయిన కుటుంబాల వద్దకు వెళ్లి మీరు ఏం న్యాయం చేశారుమాట్లాడడానికి మీరు సిద్ధమా మేము సిద్ధం మా..ఎవరివల్ల నష్టం జరిగిందో వారే చెప్తారు ఎవరు వారి కోసం కొట్టాడారు ఎవరితో న్యాయం జరిగిందో వారు చెబుతారుమీరు మాట్లాడితే జనం నవ్వుతారుమీరు కూడా బి ఆర్ స్ ప్రభుత్వంలో ఉన్నారు అప్పుడు ప్రమాదాలు జరిగినాయా లేవా రాజకీయాలు చేయవద్దని అవసరమైతే ఆ కుటుంబాలకు న్యాయం కోసం మాట్లాడాలి రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తే ఊరుకునే వారు లేరని హెచ్చరించారు. ఇప్పటికైనా మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, మంథని అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కోరుకొప్పుల నీరజా తులసిరామ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎల్లే శశిరేఖ రామూర్తి, మైదం భారతి వరప్రసాద్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ తీగల సమ్మయ్య, రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ దేవరామస్వామి బంకు మల్లేష్ పొన్నం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## నేడు ఏఐటియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్ బాబు జన్మదిన వేడుకలు.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరే గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ భోగ సతీష్ బాబు జన్మదిన వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించడానికి ఆయన అనుచరులు అభిమానులు సన్నాహాలు చేస్తున్నారు.కార్మిక సంఘం నేతలు ఆయన ఆత్మీయులు అనుచరులు యూనియన్ కార్యకర్తలు సతీష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. యూనియన్ లో ఎన్నో ఏండ్లుగా సేవలందిస్తూ నిస్వార్థంగా పనిచేస్తున్న సతీష్ బాబుకు స్వచ్ఛందంగా మనస్ఫూర్తిగా అందరూ జన్మదిన వేడుకల్లో పాల్గొనడానికి ఉత్సాహం చూపుతున్నారు.సింగరేణి కార్మికుల సమస్యలను తనదైన శైలిలో యూనియన్ ముఖ్య నేతల దృష్టికి తీసుకెళ్తూ అధికారులతో చర్చిస్తూ పరిష్కరిస్తున్నారు.సింగరేణి బొగ్గు ఉత్పత్తితో తోడ్పడుతూ ఉద్యోగిగా సింగరేణిలో పనిచేస్తూ అటు అధికారులతో అన్ని యూనియన్ నాయకులతో సత్ సంబంధాలు కలిగి ఉండి సహాయ సహకారాలు అందిస్తూ యూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న సతీష్ బాబు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుతున్నారు..

## నిరుపేద యువతి వివాహానికి సమతా ఫౌండేషన్ చేయూత

10 వేలు ఆర్థిక సహాయం, 150 మంది కి అన్నదానం



జ్యోతి నగర్ఎన్టిపిసి, మార్చి 12: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన నిరుపేద యువతి వివాహానికి సమతా ఫౌండేషన్ చేయూతని అందించింది. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు 150 మందికి అన్నదానం చేశారు. ఈ మేరకు బుధవారం రామగుండం 9వ డివిజన్ జనగామ శివాలయంలో నిర్వహించిన వివాహ వేడుకలకు తమ సమతా ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో పదికాలాలపాటు చల్లగా ఉంటూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో నిరుపేదలకు తమ వంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద యువతి కావడంతో పెళ్లి భోజనాలు ఏర్పాటు చేశామని, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సహాయంతో పదివేల రూపాయలు అందజేశామని తెలిపారు. సహాయం అడగ్గానే స్పందించి సహాయం చేసిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేశ్, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌస్, కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్, మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, మూడవ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాస సునీత, సమతా ఫౌండేషన్ సభ్యులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జనగామ స్వామి, చందనగిరి శివ ప్రసాద్, గూడూరు లవన్ కుమార్, మాస శాంత, ముడిమడుగుల సరోజ, కామేర పద్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిపి కరుణాకర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-12 అక్షరం న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పెద్దపెల్లి జిల్లా పోలీస్ శాఖ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా వచ్చిన కరుణాకర్ నేడు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# కొలనూరులో రైళ్ల నిలుపుదలకు ఎంపీ కృషి చేయాలి

**ఓదెల/పెద్దపల్లి మార్చి 12(అక్షరం న్యూస్ )**
ఓదెల మండలంలోని కొలానూరురైల్వే స్టేషన్ పలు రైలు నిలుపుదలకు ఎంపీ కృషి చేయాలి అనిమాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య విన్నపం కాజీపేట - రామగుండం రైలు మార్గంలోని నాలుగు మండలాలకు ప్రధాన నిలయమైన కొలనూరు రైల్వే స్టేషన్ లో పలు రైళ్ల నిలుపుదల చేయాలని కోరుతూ పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి యాదవ్ విన్నవించుకున్నారు. బుధవారం అయన కొలనూరు రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఆ ప్రాంత ప్రజలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా శ్రీరాంపూర్- పెద్దపల్లి - సుల్తానాబాద్- ఓదెల మండలాలకు పురాతనమైన అతిపెద్ద రైల్వే స్టేషన్ లో ప్రధాన రైళ్లు ఆగుదల లెకపోవడం బాధాకరమని నిత్యం ఎంతోమంది ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే కొలనూరు రైల్వే స్టేషన్ లో అజిని ప్యాసింజర్ తో పాటు కాగజ్నగర్,తిరుపతి సూపర్ఫాస్ట్ రైళ్లను నిలుపుదల చేయుటకు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చోరువా చూపాలని, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు లు తమ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ విన్నపించారు. గతంలో అజిని ప్యాసింజరు కొలనూరు రైల్వేస్టేషన్లో హాల్టింగ్ ఉండేదని ప్రస్తుతం అది లేకపోవడం ఈ ప్రాంత ప్రయాణికులకు ఎంతో అసౌకర్యంగా కలుగుతుందని ఆయన వాపోయారు. ఎన్నో గ్రామాలకు ప్రధాన నిలయంగా ఉన్న కొలనూరు రైల్వే స్టేషన్లో పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక శ్రద్ధ వంచి రైళ్ల నిలుపుదల చేయుటకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో కందుల సదాశివ్,



ఎస్పీ రాజయ్య, బండారి చంద్రయ్య, గుడి సుధాకర్ రెడ్డి, సాత్తూరి రాజేశం, మాటూరి ఎల్లయ్య, అజయ్, లక్ష్మయ్య, ముక్కిస మల్లారెడ్డి, తోట గట్టన్నా, శంకర్, కనుకరెడ్డి, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులుగా బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి .....



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక , మార్చి12(అక్షరం న్యూస్):**
ఈ. బయ్యారం గ్రామానికి చెందిన తెలంగాణ జన సమితి పార్టీ మండల నాయకులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి ని పినపాక మండల నూతన తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడిగా బుధవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు బి. దేవదానం ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా పినపాక మండలం తెలంగాణ జన సమితి నూతన మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను పినపాక మండల అధ్యక్షులుగా తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు బి.దేవదానం పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పగడాల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించడం జరిగింది అన్నారు. పార్టీలో నన్ను గుర్తించిన అవకాశం ఇచ్చినందుకు వారికి వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీలో క్రమం తప్పకుండా శ్రాయ శక్తుల కృషి చేసి పార్టీ బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని ఆయన తెలియజేశారు, మండలంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ని సమస్యల పరిష్కరించడం కోసం కృషి చేస్తామన్నారు , త్వరలోనే ప్రొఫెసర్ కోదండరాం తో కలిసి జిల్లా పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రూప్ టు పరీక్షా ఫలితాలలో దుగ్గిదేవర

వెంకట్ ను అత్యుత్తమ ఫలితాన్ని సాధించిన...

వెంకట్ ను సన్మానించిన..బిజెపి పార్టీ మండల నాయకులు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 12 (అక్షరంన్యూస్)**
గ్రూప్ 2 ఫలితాలలో అత్యుత్తమ ఫలితాన్ని సాధించిన మల్లారం గ్రామానికి చెందిన దుగ్గిదేవర వెంకట్ ను భారతీయ జనతా పార్టీ నాయకులు అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఉద్యోగ ప్రకటన వెలువడినా మల్లారం గ్రామంలో అత్యధిక సంఖ్యలో జిల్లాలో ఉద్యోగాలు పొందుతున్నటువంటి ఏకైక గ్రామం మల్లారం అని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కువ సంఖ్యలో పొందిన గ్రామం మల్లారం అని కొనియాడారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన గ్రూప్ టు పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దుగ్గిదేవరవెంకట్ అభినందనీయుడని వెంకట్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారిబాటలో నడవాలని తెలిపారు వెంకట్ సాధించిన ఫలితాలు మల్లారం గ్రామానికే కాకుండా తల్లాడ మండలానికి ఖమ్మం జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారని అన్నారు వెంకట్ ను కన్న తల్లిదండ్రులు అభినందనీయులని తెలిపారు దగ్గదేవర వెంకట్ ఉద్యోగ నిర్వహణలో పేద ప్రజలకు సమాజ సేవ చేయాలనీ నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజాప నాయకులు ఆపతి వెంకట రామారావు గాదే కృష్ణారావు తమ్మిశెట్టి కృష్ణ పెరిక కిరణ్ చల్లా నరేష్ సమ్మెట రాంబాబు వాడవల్లి నాగేశ్వరరావు ఎల్లంకి సుధాకర్ స్థానిక యువత పాల్గొన్నారు

## లిఅర్ధరాత్రి కొత్త రామగుండం పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీలు...

కమిషనరేట్ అంటే నేరస్తుల గుండెల్లో ఇక భయం ఖాయం.. నిజమైన పోలీసింగ్ ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొత్త పో లీసింగ్ ప్రారంభమైంది. రాత్రి 11 12 అయితే చాలు నేరస్తుల తలుపులు తెరుచుకొని శివారు ప్రాంతాల్లో సంచరించే వారి గుండెల్లో గుబలు పుట్టించే కొత్త కమిషనర్ తన పని ప్రారంభించారు. అసలు ఈ ప్రాంతంలో ఏం జరుగుతుంది పోలీసులంటే భయపడుతున్నారా.. అనే అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., అర్ధరాత్రి సమయంలో రామగుండం రైల్వే స్టేషన్, గోదావరి ఖని బస్ స్టాండ్, రామగుండం పోలీస్ స్టేషన్, పలుప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు.రామగుండం పోలీస్ కమీషనర్ గా బాధ్యత లు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డిఐజి గారు ఆకస్మికంగా అర్ధరాత్రి వేళగోదావరిఖని, రామగుండం ప్రాంతంలో పరిస్థితి ఎలా ఉంటుంది, పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లలో ప్రయాణికులతో మాట్లాడడం జరిగింది. అనంతరం రామగుండం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీడీ బుక్‌ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .

## మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 12 అక్షరం న్యూస్:**
మృతుల కుటుంబాలకు రూపాయలు 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు.రామగిరి మండలంలోని కల్వచర్లలో ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన దొంతుల శ్రీవాణి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను గెలిచిన తర్వాత రెండు రోజుల్లోనే ఇసుక రవాణాను బంద్ చేయిస్తా అని ప్రగల్భాలు పలికిన మంత్రి పదిహేను నెలలైనా ఎందుకు పట్టించుకోవడం లేదో మంథని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రెండు రోజుల్లోనే ఇసుక బంద్ చేయిస్తా అని 24 గంటల రవాణాకు తెరలేపి 15 నెలలుగా ఇసుక రవాణా ఆపడంలో మంత్రి నిర్లక్ష్యం మూలంగానే సుమారు 35 మంది బలయ్యారని అందుకు కారణమైన ప్రభుత్వ బాధ్యునిగా దుద్దిల్ల శ్రీధర్‌పై 106 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తాము అధికారంలో ఉండగా ప్రమాదాలు జరిగితే గగ్గోలు పెట్టిన మంత్రికి రక్తపు మరకలు అంటవద్దని ఇప్పుడు పోలీసులు ఏకంగా ప్రమాద స్థలాన్ని నీళ్లు పోసి కడిగేస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. తాము ప్రమాదం జరిగిన సమయంలో బాధితులకు అండగా నిలిచి రూ.30 లక్షల వరకు నష్టపరిహారం ఇప్పించామని ఇప్పుడు మంత్రిగా ఉన్న దుద్దిల్ల శ్రీధర్ మృతుల కుటుంబాల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని మానుకుని రూ. 50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, శేఖర్, నాయకులు ఆసం తిరుపతి, మల్యాల మోహన్, సైండ్ల సత్యం, రేండ్ల అశోక్, స్వామి, రాము, పోశం పాల్గొన్నారు.

# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**సదరం క్యాంపులు సజావుగా జరుగుటకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**నిర్ణీత గడువులోగా దుస్తులు నాణ్యంగా కుట్టాలి**
**యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 12 అక్షరం న్యూస్**
ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తోలి కలిసి సమీక్ష నిర్వహించారు.లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి దివ్యాంగులకు యు.డి.ఐ.డి కార్డుల జారీ కోసం సదరన్ క్యాంపు లను పరిమితమైన స్లాట్ లతో ఏర్పాటు చేసుకోవాలని, సదరం క్యాంపుల నిర్వహణ సమయంలో అవసరమైన పరికరాలు వైద్యులు అందుబాటులో ఉండాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిసేబులిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటి పై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు తేదీ రోజు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల పనుల కోసం మహిళా సంఘాలలో గల నైపుణ్యం కలిగిన టైలర్లను గుర్తించాలని, పిల్లలకు నాణ్యమైన స్కూల్ యూనిఫాం అందించాలని అన్నారు. ఏక రూప దుస్తుల కట్టింగ్ కోసం బల్క్ కటింగ్ మిషన్, బటన్ కాజా మెషిన్ ఏర్పాటు చేసుకోవాలని, మండలంలో రెండు మూడు ప్రదేశాలలో స్టిచ్చింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఏక రూప దుస్తుల కుట్టు పనులు వేగవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18 నుండి 23 వరకు..

# భగత్ సింగ్ వర్ధంతి సభలు..

**ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడుదాం..**
**మోడీ కుహనా దేశభక్తిని ఎండగడదాం..**
**దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కిన భగత్సంగ్, రాజగురు, సుఖదేవ్ల స్ఫూర్తితో పోరాడుదాం..**
**పోస్టర్ ఆవిష్కరణ చేసిన పి.వై.ఎల్, పి.డి.ఎస్.యు..**




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 12( అక్షరంన్యూస్)**
దేశం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా జరపాలని పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్ పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి సభలు పోస్టర్ లను బుధవారం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను చిరుప్రాయం అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాన్ని నాటి యువత స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు లేక, అమెరికా లాంటి దేశాలకు వెళ్తే, అక్రమ వలస దారులను ట్రంప్ ప్రభుత్వం మన దేశీయులను పట్టుకొని కాళ్లకు సంఖ్యలు వేసి, యుత ఖైదీలను తీసుకువచ్చినట్లు తీసుకువచ్చినా, మోడీ కనీసం ఖండించ లేదన్నారు. దేశ సంపదను అంతా కార్పొరేట్లకు అప్పనంగా అమ్ముతూ స్వదేశీ జపం చేస్తున్న నరేంద్ర మోడీ దొంగ దేశభక్తికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. యువతకి కనీసం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూయించక పోవడం వలన, పక్క రాష్ట్రాలకు, పరాయి దేశాలకు సైతం వలస వెళ్లాల్సి వస్తుందన్నారు. మోడీ ప్రభుత్వంపై విద్యార్థి యువకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
పోస్టర్ ఆవిష్కరణలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ పి వై ఎల్ నగర కార్యదర్శి మక్కా రవీందర్ పి వై ఎల్ నాయకులు లక్ష్మణ్ ప్రమోద్ శివ రాకేష్ పిడిఎస్యు నాయకులు వినయ్ యశ్వంత్ సాదిక్ పృథ్వి వెంకటేష్ ప్రసాద్ పి వెంకటేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి...

**కెరళ తరహాలో ఉపాధి హామీ పథకం అమలు చేయాలి..**
**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి..**
**దంపింగ్ యార్డ్ ఎర్పాటు చేయాలి..**
**రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి ..**
**జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకు యన్.యస్.పి క్వార్టర్స్ స్థలాన్ని కేటాయించాలి...**
**వైరాలో ప్రెస్ క్లబ్ ఎర్పాటు చేయాలి...**
**సిపిఐ(ఎం) ఆద్వర్యంలో వందల సంఖ్యలో ప్రజలు మున్సిపాలిటీ వద్ద మహా ధర్నా...**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 12 (అక్షరంన్యూస్)**
సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఎర్రదండు పోరుబాట పట్టారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గత 20 రోజుల నుండి మున్సిపాలిటీ పరిధిలో చేసిన సర్వేలో ప్రజలు తెలిపిన పలు రకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైరా మున్సిపాలిటీ వద్ద వందల సంఖ్యలో ప్రజలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో బారీగా పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని, ఇందిరమ్మ కాలనీ వద్ద వాగుకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని, పల్లిపాడు డబల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద, గంధం టవర్స్ వద్ద శాశ్వత సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని, సత్రం బజార్ రోడ్డు డ్రైనేజీ పునః నిర్మించాలని, కెరళ తరహాలో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, కరెంటు లైన్లకు మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలని, పెండింగులో ఉన్న రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రధానమైన డ్రైనేజీలను, అంతర్గత రోడ్లు నిర్మించాలని, ,సోమవరంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, గండగలపాడులో శ్మశాన వాటికను నిర్మించాలని, జర్నలిస్టులకు యన్.యస్.పి క్వార్టర్స్ స్థలాన్ని కేటాయించాలని, వైరాలో ప్రెస్ క్లబ్ ఎర్పాటు చేయాలని, నివాస గృహాలు అన్నింటినీ అన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రారంభించిన అభివృద్ధి పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని, కోతులు, కుక్కల బెడదను నివారించాలని, కాల్చాలి స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి పారిశుధ్యం మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ కమిషనర్ వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమీషనర్ వేణు మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలను పై అదికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబొయన నాగేశ్వరావు, దిగ్గి కృష్ణ, మచ్చ మణి, తోట నాగేశ్వరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబొయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, పైడిపల్లి సాంబశివరావు, రాచభంటి భత్తిరన్న, అనుమోలు రామారావు, తోట కృష్ణవేణి, కామినేని రవి, మల్లెంపాటి రామారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, మల్లేంపాటి ప్రసాదరావు, సంక్రాంతి పురుషోత్తం, కంసాని మల్లికాంబ, ఒర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న గొల్లమందల పద్మ...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి /తల్లాడ 12 (అక్షరంన్యూస్)**
ఉమెన్ రైట్స్ పీపుల్ ఆఫ్ చైర్ పర్సన్ నేషనల్ ఫౌండర్ ఆంధ్ర సీతక్క చేతుల మీదుగా అవార్డును గొల్లమందల పద్మ అందుకున్నారు. కౌన్సిలింగ్ ద్వారాఎన్నో కుటుం బాలను కలిపిన ఘనత గొల్లమందల పద్మ సోషల్ సర్వీస్ ప్రతి పేదవాడికి న్యాయం అందించే లక్ష్యంగా చట్టాలపై అవగాహన కల్పిస్తూ బాధ్యత మహిళలకు జెండాల విభాగం అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించడంలో వారికి వెన్నంటే ఉండడంలో రక్షణ కల్పించడంలో ప్రాముఖ్య పాత్ర పోషించింది. చట్టాలపై సమగ్ర సమాచారంతో కూడిన గర్భవ నుండి కాలగర్భం వరకు అనే ఈ కరి దీపిక తీసుకొస్తున్నాం రాజ్యాంగబద్ధంగా మహిళలకు కల్పించిన రక్షణ చట్టాలపై హక్కులపై అవగాహన కలిగి ఉండి వీటిని వ్యక్తిగతంగా సమిష్టిగా సాధించుకునే విధంగా మహిళలందరూ అవగాహన కలిగి ఉండాలి ఓటు హక్కు ప్రతి మహిళా వినియోగించుకోవాలి బాల కార్మికులు నిషేధం మరియు నియంత్రణ చట్టం 2006. లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం 2012. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 వరకట్న నిషేధ చట్టం 1961 గృహహింస నుండి మహిళలకు రక్షణ చట్టం 2005 మెన్ రైట్స్ ఫౌండేషన్ పీపుల్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ బాధ్యతలు అందుకున్న గొల్లమందల పద్మ. కులా వ్యతిరేక ఉద్యమంలో స్త్రీ హక్కుల పోరాటంలోనూ సావిత్రిబాయి నిర్వహించిన పాత్ర సాటిలేనిది కుల వ్యవస్థకు వ్యతిరేకంగా 19వ శతాబ్దంలో జరిగిన ఉద్యమాలలో నాయకత్వం వహించిన మహిళా సావిత్రిబాయి పూలే జై సావిత్రిబాయి పిలుపునిచ్చారు.

# మందులను తగలపెట్టేస్తున్నారు

**గంగారం కోమట్లగూడెం పిహెచ్ సిలో సిబ్బంది నిర్వాకం**






**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 12 (అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని నిరుపేదలకు పంపిణీ చేయాల్సిన విలువైన మందులను గంగారం కోమట్లగూడెం పీహెచ్ సిలో మంగళవారం సిబ్బంది తగలపెట్టేశారు వివారలు ఇలా ఉన్నాయి మంగళవారం గంగారం పిహెచ్ సి ని కోమట్లగూడెం 24 గంటల పిహెచ్ సి అక్షరం న్యూస్ దినపత్రిక సందర్భంగా అక్కడ ఉండాల్సిన ముగ్గురు వైద్యులు లేరు ఒకరు మీటింగ్ ఉందని మహబూబాబాద్ కు వెళ్ళగా ఇద్దరు వైద్యులు ఒక ఆయుర్వేదం విదులకుడుమ్మా కోట్టారు ఇక్కడ ఎన్ సీడ్ స్టాప్ నర్సు మాత్రమే రోగులను పరీక్ష స్తున్నారు కోమట్లగూడెం లోనూ మందులు దగ్గరవుతూ కనిపించాయి ఇక్కడ వైద్యుడు కూడా మీటింగ్ కువేళ్ళటం తోస్టాఫ్ నర్సు మాత్రమే విధుల్లో ఉన్నారు పేదలకు పంచాల్సిన విలువైన మందులని పంచకుండా గడువు తీరే వరకు వైద్య శాలలో ఉంచుకుని వాటికి కాలం చెల్లాయంటా విలువైన తగలేస్తు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు ఈవిషయం పై మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి మురళీధర్ ని వివరణ కోరగా ఇద్దరు వైద్యులు జిల్లా కేంద్రానికి సమావేశ నిమిత్తం వచ్చిన మాట వాస్తవమేనన్నారు గంగారం లో ఆయుర్వేద వైద్యులతో పాటు మారో వైద్యులు విధుల్లో ఉండాలన్నారు కోమట్లగూడెం లో ఎవరికి ఇన్ చార్జి ఇచ్చరో తెలియదన్నారు మందులు తగలపెట్టే విషయం పై విచారణకు చేస్తామని ఆయన వివరించారు

# నియోజవర్గాన్ని రాష్ట్రంలో

## మోడల్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన**



స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 12: స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంను అభివృద్ధికి మోడల్ గా తీర్చిదిద్దడం కోసం అంకిత భావంతో కృషి చేస్తానని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కేవిఎన్ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్యక్షత వహిం చగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా అంకిత భావంతో పని చేస్తున్నానని, కాంగ్రెస్ పాలనలోనే నియోజకవర్గ సంపూర్ణాభివృద్ధి సాధ్యమవుతుందని భావించి తాను కాం గ్రెస్ లో చేరానన్నారు. 16న నియోజకవర్గ కేంద్రంలో రూ.800 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని అన్నారు. సీఎం పాల్గొనే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని 36 గ్రామాల నుండి సుమారు 7వేల800 మందిని సభకు తరలిస్తామని సభాముఖంగా గ్రామ పార్టీ అధ్యక్షులు ఒప్పుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు అధికారం వెలగబెట్టిన బీఆర్ఎస్, తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించని బీజేపీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక అక్కసుతో ప్రభుత్వ పని తీరును విమర్శించడం వారి దివాళకోరుతనానికి నిదర్శనంగా నిలుస్తుందని ఎద్దేవ చేశారు. ప్రతి పక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న అర్థం.. పర్థం లేని విమర్శలను తిప్పికొట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉం దన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చం దర్ రెడ్డి, తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయమణికంఠ, మాజీ ఎంపిపి మేకల వరలక్ష్మి. లింగాజీ, బొనాసి క్రాంతి కుమార్, మేకల నరేందర్, లోనే శ్రావణ్ కుమార్, ఎండి. బాషమియా, నీలం యువరాజ్, చెంచు రమేష్. కావటి భాస్కర్, అంజిరెడ్డి, మహమ్మద్ అబ్బాస్ మియా, రాజ్ కు మార్, మంద రమేష్, బంద కుమార్. తోటకూరి రమేష్, కొంరెల్లి, రంగోజు ఈశ్వరయ్య, మహమ్మద్ షబ్బీర్ మియా, తదితరులు పాల్గొన్నారు.

## బాలల కథల పుస్తకం లిటిల్స్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-12 అక్షరం న్యూస్**
కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ గా పని చేస్తున్న పుల్లూరు జగదీశ్వర రావు రచించిన బాలల కథల పుస్తకం లిటిల్స్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఆవిష్కరించారు. 24 కథల బాలల పుస్తకం తెలుగు ఆంగ్ల భాషలలో అందుబాటులో ఉందని, సైన్స్ ను అందరికీ ముఖ్యంగా విద్యార్థులకు తెలిసే లా చక్కగా చిన్న చిన్న కథలు చెప్పడం జరిగిందని, ఈ పుస్తకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాలకు కానుకగా అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, కాల్వ శ్రీరాంపూర్ నాయక్ తహసిల్దార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 12 అక్షరం న్యూస్:**
మండలంలోని ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు కీర్తిశేషులు ముస్కు లింగారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారులు బుధవారం విద్యాసామగ్రిని అందజేశారు. 44 మందికి పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, స్కేళ్ళను ముస్కు మధుకర్ చేతుల మీదుగా పాఠశాల పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారు చేస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులను ప్రారంభిస్తామన్నారు. దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని, పిల్లలకు నాణ్యమైన విద్యను (క్వాలిటీ ఎడ్యుకేషన్) అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి పాఠశాలలో చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యతో పాటు సకల సౌకర్యాలు పొందాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, కొనుకటి శ్రీవాణి, ముసుకు మధుకర్, గ్రామస్తులు, పిల్లలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 12 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలోని రెడ్డిఫంక్షన్ హాల్ లో కాంతల సమ్మిరెడ్డి కుమారుని వివాహా మహెూత్సవానికి పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఇందులో గొట్టిముక్కుల సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులకు శంకుస్థాపన..
### - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 12 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలోని పోచమ్మ ఆలయం వరకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కృషితో మంజూరైన 20 లక్షల సిసి రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు.గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడుతూ ఆహర్నిశలు కృషి చేస్తు, 12 లక్షల నిధుల పనులను పూర్తి చేసి, పోచమ్మ ఆలయం నుండి గ్రామానికి వెళ్లే రోడ్ ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు అనిల్ కుమార్ కి తెలపడంతో వెంటనే స్పందించి పోచమ్మ ఆలయానికి సిసి రోడ్డు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 20 లక్షల నిధులను మంజూరు చేశారు.సిసి రోడ్డు మంజూరు కు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ కి గ్రామస్తులు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ కర్ర మణికంఠ, గ్రామ శాఖ అధ్యక్షుడు పింగిలి కృష్ణారెడ్డి, బుత్ అధ్యక్షులు మల్లెత్తుల తిరుపతి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల గణపతి, వెన్నం సుధాకర్ రెడ్డి, జంగా రామకృష్ణారెడ్డి, నీలం ఆదిరెడ్డి, వేల్పుల లచ్చయ్య, మాజీ సర్పంచ్,మల్లేత్తుల అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ కానుగాంటి సత్యనారాయణ రెడ్డి, వెల్పుల లచ్చయ్య, కానుగంటి మధుకర్ రెడ్డి, కాల్వ శీను, తదితరులు పాల్గొన్నారు..

# 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**మద్నూర్ /మార్చ్ 12 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
గ్రామాల అభివృద్ధి కోసం జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పెద్ద పీఠ వేయడం జరుగుతుంది. గ్రామాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కలుగే విధంగా కార్యాచరణ చేపట్టడం జరిగింది. బుధవారం రోజున మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి పనులు ప్రారంభించడం జరిగింది. సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామానికి ఎమ్మెల్యే ప్రత్యక చోరువాత 10 లక్షలు నిధులు మంజూరు కావడం తో గ్రామస్థులు ఇందిరమ్మ సొసైటీ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, యుత్ మండల అధ్యక్షుడు హన్మంత్ యాదవ్ సిసి రోడ్డు పనులకు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించడం జరిగింది. కాంట్రాక్టర్ సాయి బాబా మాట్లాడుతూ ఇందిరమ్మ సొసైటీ కాలనీ లో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళడానికి కాలనీ వాసులకు వర్ష కాలంలో గర్భిని స్త్రీలకు, బాలింతలకు, అంగన్వాడీ విద్యాబ్యాసం నేర్చుకునే విద్యార్థులకు అనేక ఇబ్బందులు కలుగటం మూలంగా ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెల్లి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇందిరమ్మ సొసైటీ వాసులకు సిసి రోడ్డు నిర్మాణం ద్వారా మౌలిక రహదారి వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సిసి రోడ్డు ప్రభుత్వ పాఠశాల, పశు వైద్య శాల మూల నుండి అంగన్వాడీ కేంద్రం వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, మొయిన్ పటేల్, జావీద్ పటేల్, కొండా గంగాధర్, అశోక్ పటేల్ జంషెడ్వార్, బండి గోపి, అంజప్ప, తుకారాం(షేకపూర్ ), బొజ్జా మాధు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందీ లెక్చరర్లుగా నియామక పత్రాలు అందుకున్న మండల వాసులు





**మద్నూర్ / మార్చ్ 12 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
చదువుకు పట్టుదల, కృషి అబ్యాసం, తపన ఇష్టం ఉంటే పుస్తక జ్ఞానం తో నిత్య జీవితంలో ఉజ్వల భవిష్యత్తు రాబట్టడం జరుగుతుందని మద్నూర్ మండల కేంద్రానికి చెందిన పేదరికన్ని జయించి ఉన్నత ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలబడటం జరిగింది. ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో జూనియర్ లెక్చరర్ల నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించి లెక్చలార్లకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రోజున మద్నూర్ మండలానికి చెందిన విశ్వజిత్ కాంబ్లె, డాంగే జ్ఞానేశ్వర్, గైక్వాడ్ సాంబాజీ హింది జూనియర్ లెక్చలర్ నియామకాలు అందుకున్నరు.మండలానికి చెందిన ముగ్గురు యువకులు హింది విభాగంలో లెక్చరర్ల ఉద్యోగాలు సాధించినదుకు ఉమ్మడి మండలాల ప్రజలు, స్నేహితులు, బందు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనాలు తెలిపారు.

1) విశ్వజిత్ కాంబ్లె ( హిందీ జూనియర్ లెక్చరర్ - మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోస్టింగ్ ) : మద్నూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబంలో జన్మించి పేదరికాన్ని జాయించడం జరిగింది. తల్లిదండ్రులు సంజయ్ సవిత కాంబ్లె, తండ్రి దెగ్లూరు లోని ప్రవేటు కళాశాలలో లెక్చరర్లుగా ప్రతి రోజు మద్నూర్ నుండి దెగ్లూరు కు సైకిల్ పై వెళ్లి ప్రవేటు కళాశాల, పాఠశాలలో పార్ట్ టైం గా విద్యాబ్యాసన్ని అందించే వారు. పిల్లలను మంచిగా చదువుపించే బాధ్యత నిర్వహిస్తూ వారికి మంచి విద్య మార్గ దర్శం తండ్రి సంజయ్ అందించడం జరిగింది. మద్నూర్ కేంద్రంలోని గురుకుల (బిసి - జనరల్ ) గురుకులంలో 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యను నేర్చుకోవడం జరిగింది. చిన్నపటి నుండి విశ్వజిత్ చదువులో ముందంజలో ఉండే వాడు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధ ఇష్టంతో గ్రహించి బేసిక్ విద్యపై పట్టు సాధించి క్లాసులలో మొదటి ర్యాంకు సాధించే వాడు. విశ్వజిత్ కుటుంబం పూర్తి స్థాయిగా పేదరికంలో ఉండి పిల్లలకు మంచి విద్యను అందించారు. విశ్వజిత్ గత డియస్సిలో హింది స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి పిట్లం మండలం వడ్లంలో ఉపాధ్యయుడిగా విధులు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ లెక్చరర్లకు నియామక పత్రాలు అందించారు. విశ్వజిత్ మద్నూర్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టింగ్ తీసుకోవడం జరిగింది. విశ్వజిత్ మామ రంజిత్ అల్లుడు విశ్వజిత్ చదువుకు దగ్గరగా ఉండి ఆర్థికంగా కానీ ఉన్నత చదువుకు తన వంతు సహాకారాలు అందించడం జరిగింది.

2) డాంగే జ్ఞానేశ్వర్ (హిందీ జూనియర్ లెక్చరర్ నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోస్టింగ్ ) జ్ఞానేశ్వర్ మద్నూర్ కేంద్రంలోని రాష్ట్ర సరిహద్దు చిట్టా చివరి గ్రామమైన ఖరాగ్ గ్రామానికి చెందిన డాంగే భుజంగ్ డాంగే సేవంతా బాయి నాలుగవ కుమారుడు. కష్టం చేసిందాకా రెక్క ఆడదు అన్నట్టు సామెత డాంగే జ్ఞానేశ్వర్ తండ్రి కూలి పనులు చేస్తూ ఇంటి బాధ్యత మోస్తూ పిల్లలను చదువ నేర్పించడం జరిగింది. ఖరాగ్ గ్రామానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు వారి ఊరికి ఒక బస్సు కూడా నడవలేదు అంటే వారి గ్రామం ఏ విధంగా ఉంటాది అర్థం చేస్కోవచ్చు. ఖరాగ్ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకున్నా డాంగే జ్ఞానేశ్వర్ చదువు కొనసాగిస్తూ ఉన్నత చదువు చదువుతూ మంచి ఉన్నత ఉద్యోగం సాధించి గ్రామ పేరు ప్రక్యత సాధించాలని ఇష్టం, కష్ట పడి చదివి హింది జూనియర్ లెక్చరర్గా ఉద్యోగం సాధించడం విశేషం. ఖరాగ్ గ్రామస్థులు జ్ఞానేశ్వర్ యొక్క కృషికి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గత గురుకుల నియామకలలో డాంగే జ్ఞానేశ్వర్ మహాత్మ జ్యోతిభ పూలే జూనియర్ కళాశాల ఎర్రహడ్ లో జూనియర్ లెక్చరర్గా విధులు నిర్వహించడం జరిగింది. బుధవారం రోజున ఇచ్చిన నియామక పత్రాలలో హిందీ జూనియర్ లెక్చరర్గా నారాయణఖేడ్ జూనియర్ కళాశాలలో పోస్టింగ్ తీసుకోవడం జరిగింది.

3) గైక్వాడ్ సంభాజీ (హిందీ జూనియర్ లెక్చరర్ - గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాల పోస్టింగ్ )మద్నూర్ మండలం గోజే గావ్ గ్రామానికి చెందిన గైక్వాడ్ మాదారవ్ రాజా బాయి నాలుగవ సంతానం. తండ్రి వ్యవసాయం, కూలి పని చేస్తూ కొడుకు జీవితం ఉజ్వల భవిష్యత్తు కావాలని రాత్రి పగలు అనక కష్ట పడి కూలి పనులు చేస్తూ కుమారునికి మంచిగా చదువు అందించడం జరిగింది. గైక్వాడ్ సంభాజీ పెదరకాన్ని జాయించి కష్ట పడి ఉన్నత చదువు చదివి గత గురుకుల డియస్సిలో టిజిటి, పిజిటి ఉద్యోగాలు సాధించి బిచ్కుంద కేంద్రంలోని మహాత్మ జ్యోతిభ పూలె గురుకులంలో హిందీ లెక్చరర్ గా విధులు నిర్వహించడం జరిగింది. బుధవారం అందించినటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల నియామక పత్రాలలో గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టింగ్ తీసుకోవడం జరిగింది. ఈ ముగ్గురు కూడా పేదరికాన్ని జాయించి పట్టుదల కృషి, ఇష్టం తో చదివి ఉన్నత ఉద్యోగాలు జూనియర్ లెక్చరర్లు గా నియామకాలు కావడం తో ఉమ్మడి మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనాలు తెలిపారు. ఈ ముగ్గురిని ఆదర్శంగా తీస్కొని ఉమ్మడి మండలాల విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు, గ్రామాల యొక్క పేరు ప్రక్యత సాధించాలని కోరారు.

### సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల మరమత్తుల కోసం
## నిధులు కేటాయించిన.. ప్రభుత్వానికి ధన్యవాదాలు

**ఆయా స్కూల్స్ మరమత్తులు విషయంలో ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా.. పక్కదారి పోకుండా వినియోగించాలని బీమ్ వారియర్స్" తరపున ప్రభుత్వానికి వినతి.....**

**భీమ్ వారియర్స్ -ఉమ్మడి ఖమ్మం**




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 12 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ పరిధిలో ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 బాలికలు,1 బాలురు సాంఘిక సంక్షేమ గురుకులాల శాశ్వత భవనాల మరమ్మతుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం ప్రభుత్వానికి ధన్యవాదాలు..ఈ నిధులు ఉపయోగించడంలోని ఏమాత్రం ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా అవకతవకులు జరగకుండా ప్రతి రూపాయి ఖర్చుచేసి విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన వసతులు ముఖ్యంగా నీటి సమస్య రాకుండా,క్లాస్ రూమ్స్ ,గ్రౌండ్, శానిటేషన్ ప్రతి దాంట్లోని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు చేయాలని అదేవిధంగా, నాణ్యత గల మెటీరియల్ తోని మరమ్మత్తులు చేయాలని కోరుతూ ఏ మాత్రం అవకతవకలు జరగకుండా నిత్యం ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ మరియు స్థానిక స్కూల్స్ ప్రిన్స్ పాల్స్,హ ఏమాత్రం రాజీ పడకుండా నిర్మాణాలు మరమ్మత్తులు శ్రద్ధ వహిస్తూ విద్యార్థుల యొక్క భావి భవిష్యత్తుకు సపోర్ట్ గా ఉండాలని కోరుకుంటూ అదేవిధంగా కాంట్రాక్టర్లకు కూడా చాలా పకడ్బందీ ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులని భీమ్ వారియర్స్ - ఉమ్మడి ఖమ్మం తరుపున కోరుతున్నారు.కార్యక్రమంలో భీమ్ వారియర్స్ ప్రెసిడెంట్, మాజి స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ స్వేరో, ప్రధాన కార్యదర్శి పృథ్వి రాజ్, భీమ్ వారియర్స్ జిల్లా కన్వీనర్ యంగల వెంకటేష్ స్వేరో తదితరులు పాల్గొన్నారు..

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి /వైరా 12 (అక్షరంన్యూస్)**
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో లయన్ ఉంద్రు వరలక్ష్మీ లగడపాటి ప్రభాకరరావు ఆర్థికసహాయం తో ఇందిరమ్మ కాలనీ కీ చెందిన తాళ్ళూరి భిక్షం ఇటీవల అకాల మరణం చెందగా వారీ కుటుంబానికి నిత్యావసర సరుకులు మరియు కార్యక్రమానికి ఆర్థికసహాయం అందించారు.ఈ కార్యక్రమములో జివిస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, జెసి ఉంద్రు వరలక్ష్మీ, శ్రీకాంత్, తోటకూర గంగవరపు కిషన్ పాల్గొన్నారు.



మధ్యాహ్నం కొబ్బరి బొండాలు తాగుతారు. అయితే ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి?, ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది మీకు ఎవరూ చెప్పి ఉండరు. ఈ స్టోరీలో మేము ఆ విషయాలన్నీ మీకోసం వివరించాము. వాటిని పూర్తిగా చదివి, పూర్తి వివరాలు తెలుసుకోండి. ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే ప్రయోజనాలు శరీరానికి చల్లదనం



# ఎండలో కొబ్బరి బొండాలు తాగుతున్నారా?

ఎండాకాలం వచ్చేసింది. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది **"తమలపాకుతో తమాషాలు కాదు..**తల్లిలా మేలు,క్యాన్సర్ ని కూడా అడ్డుకుంటుంది!" ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన శరీరానికి తక్షణ చల్లదనం అందుతుంది. అలాగే శరీరంలోని వేడిని ఇది తగ్గిస్తుంది. దీని వల్ల శరీరంలోని నీరు త్వరగా ఇంకిపోకుండా ఉంటుంది. అలాగే చాలాసేపు వరకు దాహాన్ని నివారించుకోవచ్చు. డీహైడ్రేషన్ బారి నుంచి రక్షిస్తుంది "ఈ గింజలు తింటే జుట్టు రాలడం తగ్గిపోతుంది, ఎంత గుంజినా ఒక్క వెంట్రుక కూడా ఊడదు!" కొబ్బరి బోండాల్లో ఎలక్ట్రోలైట్స్, ఇతర ముఖ్యమైన పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. అలాగే డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. అలాగే ఎండదెబ్బ తగలకుండా రక్షిస్తుంది. జీర్ణక్రియకు మంచిది కొబ్బరి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచడం కొబ్బరి బొండాలు ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్య నిపుణులు చెప్పిన విషయం తెలిసిందే. ఎందుకంటే ఇది విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే మనం వైరల్ ఇన్ఫెక్షన్స్ బారి నుంచి తప్పించుకోవడానికి ఉపయోగపడుతుంది.

చర్మ ఆరోగ్యానికి మంచిది కొబ్బరి నీరు చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు మొటిమలను నివారించడానికి సహాయపడుతుంది. అందుకే కొబ్బరి నీళ్లు తాగడం వలన శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా, యవ్వనంగా కనిపిస్తుంది. ఇలాంటి రియాలిటీ షో ఎక్కడా చూసి ఉండరు**కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే సమస్యలు: అధిక చక్కెర:** కొబ్బరి నీటిలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. **కిడ్నీ సమస్యలు:** కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది, కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తీసుకోకూడదు. ఇందులోని పొటాషియం కారణంగా ఆ సమస్యలు ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కొబ్బరి నీటికి కొంతమందికి అలెర్జీ ప్రతిచర్యలు ఉండవచ్చు. అందుకే కొబ్బరి నీరు అంటే అలర్జీ ఉన్న వ్యక్తులు వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది.



# బీట్‌రూట్ ఇడ్లీ..

ఇడ్లిలలో చాలా రకాలు ఉటాయి. ప్రతి ఒక్కరికీ ఇవి ఎంతో ఇష్టమైన అల్పాహారం. వీటిని చేసుకోవడం కూడా సులభం. అలాగే సులువుగా అరిగిపోతాయి కూడా. అయితే మీరెప్పుడైనా బీట్‌రూట్ ఇడ్లీలు తిన్నారా? ఇవి అచ్చం గులాబీ పువ్వుల మాదిరిగానే ఉంటాయి. వీటిని చేసుకోవడం కూడా చాలా సులభమైన ప్రక్రియ. ఈ స్టోరీలో మేము బీట్‌రూట్ ఇడ్లీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు: బియ్యం - రెండు కప్పులు మినప్పప్పు - ఒక కప్పు బీట్రూట్ - ఒకటి నెయ్యి - ఒక స్పూన్ ఉప్పు - రుచికి సరిపడా తయారీ విధానం: ఈ బీట్‌రూట్ ఇడ్లీ తయారు చేయడానికి ముందుగా బియ్యం, మినప్పప్పును విడివిడిగా కడిగి ఆరు గంటల పాటు నానబెట్టుకోవాలి. అలాగే ఒక బీట్‌రూట్ తీసుకొని శుభ్రం చేసుకోవాలి. దానిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకొని, మిక్సీలో వేసుకొని మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు నానబెట్టిన బియ్యం, మినప్పప్పును ఆ గంటల తరువాత మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. రెండింటిని కలిపి ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. బీట్రూట్ పేస్ట్‌ను కూడా ఇందులో కలిపి మిశ్రమాన్ని రాత్రిపూట పులియబెట్టాలి. ఆ తరువాత ఇడ్లీ పాత్రలో ఈ బీట్‌రూట్ పేస్ట్ కలిపిన పిండిని పోసుకొని ఉడికించాలి. ఆ తరువాత ఇడ్లీలను తీసుకొని ఓ ప్లేట్‌లో పెట్టుకుంటే బీట్‌రూట్ ఇడ్లీలు సిద్ధమైనట్లే. వీటిని వేడి వేడిగా కొబ్బరి చట్నీతో లేదా సాంబార్‌తో తినొచ్చు.

# మార్పు మీరే గమనిస్తారు!



ఈ మధ్య కాలంలో పిల్లలను పెంచడం చాలా సవాలుగా మారింది. ఉద్యోగం, వృత్తి, వ్యాపారాల్లో తల్లిదండ్రులు బిజీగా ఉండడం వల్ల పిల్లలను సరైన రీతిలో పెంచలేకపోతున్నారు. వారికి సరైన గైడెన్స్ ఇవ్వలేకపోతున్నారు. అలాగే క్రమశిక్షణ నేర్పించలేకపోతున్నారు. దీని కారణంగా పిల్లలు పెరుగుతున్న కొద్దీ మొండిగా, కోపంగా మారుతున్నారు. వారిని అదుపులో ఉంచడం, చెప్పిన మాటను వినేలా చేయడం సవాలుగా మారుతోంది. దీంతో పిల్లల మొండితనం ఎలా కంట్రోల్ చేయాలో తెలియక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. అయితే పిల్లలు తమ మాట వినేలా చేయాలంటే తల్లిదండ్రులు వారిపట్ల వ్యవహరించే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తల వల్ల పిల్లల తీరులో మార్పు వస్తుంది. అలాగే పిల్లలు మొండిగా కాకుండా మృదువుగా మారతారు. ఆ జాగ్రత్తలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. "పిల్లలకు ఏ వయసులో టీ, కాఫీలు ఇవ్వాలో తెలుసా?" భయపెట్టడం, బెదిరించడం చేయడకూడదు పిల్లల మొండితనం పోవాలంటే వారితో సానుకూలంగా మాట్లాడాలి. వారిని భయపెట్టడం, బెదిరించడం, వాదించడం, వారిని కొట్టడం వంటివి చేయకూడదు. పిల్లలకు చెడు అలవాట్లపై ఒక అవగాహన కల్పించాలి. ఒకవేళ వారుతప్పుగా ప్రవర్తిస్తున్నట్లైతే.. వారికి మంచి ఏదో చెడు ఏదో ఒక స్నేహితుడి మాదిరిగా చెప్పడానికి ప్రయత్నించండి. ఇలా చేయడం వల్ల వారికి మంచి చెడులపై అవగాహనతో పాటు మొండితనం కూడా వెళ్ళిపోతుంది."బిజీగా ఉన్నారని పిల్లల లంచ్ ఇవి పెట్టడం చాలా డేంజర్..తల్లి తెలుసుకోవాల్సిన మొదటి విషయం ఇదే!" పిల్లలకు రూల్స్ పెట్టడం, బెదిరించడం కఠినంగా వ్యవహరించడం వల్ల వారు ఒత్తిడికి లోనవుతారు. దీని కారణంగా వారు ఒంటరిగా ఉన్న సమయాల్లో కలత చెందుతారు. అందుకే పిల్లలను అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలి. వారిని ప్రతి పనిలోనూ ప్రేరేపించాలి. బాగా చదివితే బహుమతులు ఇవ్వడం, లేదా కొనిస్తామని చెప్పడం చేయాలి. ఇలా చేయడం వల్ల వారిలో మంచి ప్రవర్తన, మంచి ప్రదర్శన కారణంగా బహుమతులు దొరుకుతాయని నమ్మకం ఉంటుంది. నో అంటే నో పిల్లలకు ఇంట్లో కొన్ని రూల్స్ పెట్టినపుడు ఆ రూల్స్‌కు కట్టుబడి ఉండాలి. ఒకసారి నో చెప్పిన మాటపై లేదా వ్యవహారంపై నో అంటే నో అనే ధోరణితో ఉండాలి. వారు ఎంత మారం చేసినా, ఎంత ఏడ్చినా, వారికి ఒత్తిడికి లొంగకూడదు. మీరు లోగిపోతే ఆ రూల్స్‌కు విలువ ఉండదు. ప్రతీసారి ఇలానే చేసే అవకాశం ఉంది. మరింత మొండిగా మారే ప్రమాదం ఉంది. "ఈ ఆహారపదార్థాలను ఎక్కువ మంట మీద వండితే క్యాన్సర్ రావడం పక్క" ప్రశాంతంగా వ్యవహరించండి పిల్లలు మొండిగా ఉన్నప్పుడు చాలామంది తల్లిదండ్రులు తమ ఓపికను కోల్పోతుంటారు. ప్రశాంతంగా లేకుండా కఠినంగా వ్యవహరిస్తుంటారు. కొందరు తల్లిదండ్రులు పిల్లలపై అరుస్తుంటారు. వారిని కొడతారు కూడా. పిల్లల పట్ల ఇలా వ్యవహరించడం ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల పిల్లలు ఇంకా మొండిగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పిల్లలు మొండితనం ప్రదర్శించేటప్పుడు భావోద్వేగాలకు లోనవకుండా ప్రశాంతంగా ఉంటూ వారి చర్యలపై స్పందించాలట. ప్రశాంతంగా ఉంటూ వారిని మార్చే ప్రయత్నం చేయాలట.




# డాలర్‌తో పోలిస్తే ఆల్ టైం కనిష్టానికి రూపాయి.. ఎందుకంటే..

కెనడా, మెక్సికో, చైనాలపై ట్రంప్ సుంకాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం భయాలను రేకెత్తించాయి. దీంతో సోమవారం (ఫిబ్రవరి 3, 2025) భారత రూపాయి విలువ 67 పైసలు తగ్గి %ఖూ% డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్ట స్థాయి 87.29కి చేరుకుంది.

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ంశీఖుశ్రీం ˉతీబఎజూ%) ఇటీవల పలు దేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 2025 ఫిబ్రవరి 3న భారత రూపాయి (%×అఞఖుఅ =బజూవవ%) డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

ట్రంప్ బెదిరింపులు.. టంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది.

.ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, 1.2261, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు.ఈ సుంకాల విషయంలో..ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




జీఎసటీ రేట్లనీ హేతుబద్ధీకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఇందుకోసం ఇప్పటికే కసరత్తు ప్రారంభమైనట్లు అధికార వర్గాలు చెప్పాయి...ఇక జీఎసటీ రేట్ల హేతుబద్ధీకరణ !న్యూఢిల్లీ: జీఎసటీ రేట్లనీ హేతుబద్ధీకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఇందుకోసం ఇప్పటికే కసరత్తు ప్రారంభమైనట్లు అధికార వర్గాలు చెప్పాయి. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన మంత్రుల బృందం (జీఓఎం) దీనిపై ఇప్పటికే కసరత్తు చేస్తోంది. తాజా కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.12 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉండే వ్యక్తులకు పూర్తి పన్ను మినహాయింపు ప్రకటించారు. దాంతో పాటు వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుల భారం తగ్గేలా పన్నుల శ్లాబులనీ సవరించారు. జీఎసటీ రేట్ల హేతుబద్ధీకరణ విషయంలోనూ ఇదే పద్ధతి అనుసరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలను కూడా కలుపుకోవాలని యోచిస్తున్నట్టు భావిస్తున్నారు. త్వరలో జరిగే జీఎస్‌టీ మండలి సమావేశం ఇందుకు వేదిక అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల జీఎసటీ ఆదాయాలకు గండి పడకుండా, మధ్య తరగతి ప్రజలపై పన్ను పోటు తగ్గేలా ఈ హేతుబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

# నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేస్తాను -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 12 / అక్షరం న్యూస్ :**

నార్సింగి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీలో ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్డు నెట్వర్కు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడం, కాలనీలలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం తన లక్ష్యమని అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో పత్రిక సమావేశంలో మాట్లాడారు. రూ.81 కోట్లతో మున్సిపల్ లో ఆవశ్యకమైన అభివృద్ధి పనులను త్వరితగతిన చేయడానికి ఆదేశించామన్నారు. రూ.20 కోట్లతో కోకాపేట్ విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్డు అభివృద్ధి సుందరీకరణ, రూ.11.50 కోట్ల తో రాయల్ ఫంక్షన్ హాల్ నుండి నార్సింగ్ జంక్షన్ వరకు ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డు వెడల్పు, ఫుట్ పాత్ నిర్మాణం డివైడర్ నిర్మాణం, రూ.13 కోట్లతో కోకాపేట్ సర్కిల్ నుండి గండిపేట్ సాయిబాబా గుడి వరకు బీటీ రోడ్డు వెడల్పు ఫుట్పాత్ నిర్మాణం డివైడర్ నిర్మాణం, రూ.10 కోట్లతో మంచిర్యాల బాలాజీ నగర్ యందు మెయిన్ రోడ్డు కల్వర్టు నుండి మూసీ నది వరకు బాక్స్ నిర్మాణం, రూ.1.50 కోట్లతో నార్సింగిలో ఆవు దూడ జంక్షన్ నిర్మాణం, రూ.8 కోట్లతో నార్సింగి లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయుట, రూ.5 కోట్లతో నార్సింగి లో మూడు ఎకరాలలో పిల్లలకి పెద్దలకు అనువుగా తగు సౌకర్యాలతో పార్కుని ఏర్పాటు చేయుట, అల్లు స్టూడియో నుంచి గ్లోబల్ హెడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణము, మంచిరేవులలో 2 జంక్షన్ల నిర్మాణము, పుల్కాపూర్ నాలా పునరుద్ధరణ, నార్సింగి పురపాలక సంఘ పరిధిలో ఇదివరకే మొదలుపెట్టి అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేయుట, నార్సింగిలో రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేయుట వంటి పనులన్నీ త్వరితగతిన చేపట్టుటకు కమిషనర్ ను ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ కమిషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మల్లేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు, అమరేందర్ రెడ్డి, శివారెడ్డి, దుర్గేష్, నార్సింగి పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డీఈ నరేష్, టీపీవో మణిహారిక, ఆర్ నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రాగుల మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 12 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సాయిల్ల (ఒగ్గు) వంశీయుల ఆధ్వర్యంలో శ్రీ రాగుల మల్లికార్జున స్వామి భ్రమరాంబికా దేవి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమాలు ఆదివారం రోజున పుట్ట బంగారు తెచ్చుట, సోమవారం రోజున మల్లికార్జున స్వామి లగ్నం కార్యక్రమం,మంగళవారం రోజున జోగు తిరుగుట,బుధవారం రోజున నాగవెల్లి కార్యక్రమ%శీ%తో ముగిశాయి. బుధవారం రోజున నాగవెల్లి రోజున స్వామివారికి దూప దీప నైవేద్యాలు సమర్పించి స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు పూజారులు, సాయిల్ల,వంశీయులు, బంధువులు,కుల పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పోలీసుస్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ



**తనిఖీ చేసినపోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్**

చొప్పదండి /కరీంనగర్,మార్చి 12 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐ.పి.ఎస్. తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ , పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై అనూష,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 12 / అక్షరం న్యూస్ :

పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొండకళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ శివపురి కాలనీకి చెందిన కే నాగలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో సర్జరీ నిమిత్తం డబ్బులు లేకపోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకుంది. దీంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఈ మేరకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రామకృష్ణారెడ్డి అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల వైద్యం కోసం కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సైతం సానుకూలంగా ఉన్నారని అన్నారు. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు, సీనియర్ నాయకులు జయరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్, శివగంగా, విజయ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నెమలినగర్ లో ప్రజల సమస్యలను పరిష్కరించాలి సీపీఎం నాయకులు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 12 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ నెమలి నగర్ లో ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు డీ జగదీష్, గండిపేట్ మండల కార్యదర్శి డి ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఈ మేరకు గండిపేట్ మండల కార్యాలయం ఎదుట కమిటీ సభ్యుడు ఎం.అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఆఫీసర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్, రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, రోడ్లు లేవని, బస్సు సౌకర్యం లేదన్నారు. 60 గజాల ఇండ్ల నుంచి హైవే రోడ్డుకు కొత్త రోడ్డు వేయాలని అన్నారు. సర్వే నంబర్ 290 లో 419 ఇండ్ల పట్టాలు ఇచ్చారన్నారు. గతంలో బడాబాబులు భూ కబ్జా చేస్తున్నారన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకుని కబ్జా అయిన భూమిని కాపాడాలని, అక్కడ ఇల్లు లేని పేదలకు 60 గజాల చొప్పున ఇవ్వాలని తహశీల్దార్ కు చెప్పామని, వారు కలెక్టర్ తో మాట్లాడుతానని సమాధానం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నాగేష్ గౌడ్, లక్ష్మణ్ కుమార్ గౌడ్, పార్టీ సభ్యులు రఘు, రామాంజనేయులు, మహేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ఎంసీ ప్లాంట్‌ను తొలగించండి


**అట్లాంటిస్ ఆర్ఎంసీ ప్లాంట్‌ను మూసివేయాలని కోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయం -ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 12 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వాసవి అట్లాంటిస్ ఆర్ఎంసీ ప్లాంట్ ను మూసివేయాలని హై కోర్టులో ఆదేశాలు ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయమని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు. బుధవారం దిసిటిజన్స్ కౌన్సిల్, హాల్ మార్క్ విసినియా గౌతమ్, మైహోం అవతార్ సుబ్బారెడ్డిలు హై కోర్టులో పిటిషన్ వేయడంతో కోర్టు సానుకూలంగా స్పందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 3 సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు దుమ్ము దూళి, వాయువు, శబ్ద కాలుష్యంతో నానా తిప్పలు పడుతున్నట్లు తెలిపారు. స్థానిక నివాసుల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టినా, తలపెట్టిన కృషి గుర్తించనప్పటికీ, సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లు స్తబ్దుగా ఉండి తమాషా చూశారన్నారు. హై కోర్టులో గత వారం, ఈ వారంలో 2 రోజులు వాదోపవాదాలు విని ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకొని ప్రజల అనారోగ్య సమస్యలకు వారు హాస్పిటల్లో పడుతున్న ఇబ్బందులను విని, పసిపిల్లలు వారి తల్లిదండ్రుల ఆవేదనను విని, వయోజన వృద్దుల క్షేమం కోరి ప్రజల గొంతుకు మద్దతు తెలుపుతూ తీర్పు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల సమస్యలను తీర్చడానికి ది సిటిజన్స్ కౌన్సిల్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు.

## మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 12 / అక్షరం న్యూస్ :

యునైటెడ్ వే హైదరాబాద్ సహాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ల మద్దతుతో మహిళా దినోత్సవ వేడుకలను లక్ష్మమ్మ గుడి అయ్యప్ప భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో వివిధ అవగాహన సెషన్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రంగాలలో మహిళల సహకారాన్ని గుర్తించారు. యునైటెడ్ వే హైదరాబాద్ సీఈఓ రేఖ శ్రీనివాసన్ ఈ కార్యక్రమానికి హాజరై మహిళా సాధికారత, నాయకత్వం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, సహాయకులు, స్థానిక ప్రతినిధులు, లబ్ధిదారులు సహా అనేక మంది కమ్యూనిటీ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం, విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. యునైటెడ్ వే హైదరాబాద్ నిరంతర చొరవలు, సహకారాల ద్వారా మహిళల సంక్షేమం, కమ్యూనిటీ అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉందని వివరించారు.

# రాగంపేట లో వీధి సింహాల స్వైర విహారంతో 5 గురికి గాయాలు

- ఆరు గ్యారంటీలకు అదనంగా కుక్కలు కరిచే గ్యారంటీ అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం
- చొప్పదండి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి/ కరీంనగర్, మార్చి 12 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో వీధి కుక్కలు బుధవారం ఉదయం ఐదుగురు వ్యక్తులనుకరచి గాయపరచాయి. బాధితులను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి వైద్య సదుపాయంఅందించారు.

దీకొండ లక్ష్మి, దీకొండ లింగమ్మ అనే మహిళలు ఉదయం కల్లాపి చల్లడానికి ఉద్యుక్తులవుతుండగా వారిద్దరిలో ఒకరికి చేతిపైన, మరొకరికి కాలిని కరచాయి.సిర్ర రిషిక అనే బాలిక తన ఇంటి ముందు నిలబడి ఉండగా ఆమెపై దాడి చేశాయి.దయ్యాల లస్మయ్య అనారోగ్యం తో బాధపడుతూ తన ఇంటి సమీపంలో ఉదయం నడక (ఉదయ వ్యాహ్యాళి ) చేస్తుండగా అతని పై



దాడి చేశాయి.ఆవుల లక్ష్మి అనే మహిళ పై దాడి చేసి ఆమె కింద పడిపోగా ఆమె కాలును, చేయిని కొరికాయి.

ఒకే రోజు ఐదుగురు వ్యక్తుల పై కుక్కలు దాడి చేయడం తో గ్రామస్తులు ముక్తకంఠంతో వీధి సింహాల బెడద నుంచి తమను కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజీ ఎంపిటిసి సభ్యుడు , మండల మాజీ ఎంపీటీసీ పోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కుక్కల బెడదను చాలా తేలికగా తీసుకుంటుందని బడికి ట్యూషన్లకు వెళ్లడానికి పిల్లలు జంకుతున్నారని, ఇంటి ముందు సేద తీరుతున్న వృద్ధులపై దాడి చేస్తున్నాయని,ప్రభుత్వం వీధి సింహాలపై చూపిస్తున్న కారుణ్యం మనుషులపై చూపించడం లేదన్నారు.ప్రభుత్వ అసమర్థ వైఖరి తెలంగాణ ప్రజలకు శాపంగా మారిందని అరుగ్యరంటీల సంగతేమో గానీ ప్రజలకు కుక్కలు కరవడం మాత్రం గ్యారంటీ గా మారిందని కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం వీధి సింహాల బెడదనుంచి చొప్పదండి ప్రజలను రక్షించాలని విజ్ఞప్తి చేశారు

# విద్యార్థులు ఒత్తిడిని తట్టుకుంటూ పరీక్షల భయాన్ని జయించాలి..





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి
- చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది....
- పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు...
- పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి12 (అక్షరంన్యూస్)

పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు.

కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాల పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని సూచించారు.పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుకబడిన విద్యార్థులుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు.ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## వైరా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు పెన్నులు పెన్సిల్స్ పంపిణీ...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 12 (అక్షరంన్యూస్)

వైరా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కల్వ సుజాత ఆర్యవైశ్య అభిమాన సంఘ నాయకుడు గ్రంధిప్రవీణ్ కుమార్ సోదరి దాసపాటి ఆకాంక్ష పుట్టినరోజు సందర్భంగా కొనిజర్ల మండలం వైరా మున్సిపాలిటీ పరిధిలో గల ఎంపీపీ స్కూల్ శాంతినగర్ ఎస్టి కాలనీ స్కూల్ నందు పిల్లలకు పెన్నులు పెన్సిళ్లు చాక్లెట్స్ బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వాసవి క్లబ్



ప్రెసిడెంట్ రాయల్ నాగేశ్వరరావు సెక్రటరీ జీవివి రవికుమార్ ట్రెజరర్ మైలవరపు శ్రీనివాస రావు కల్వ సుజాత ఆర్యవైశ్య అభిమాన సంఘం వైరా వారు తాడికొండ రాము అనుమోలు భాస్కరరావు కొణతం రాజారావు హేడ్ మాస్టర్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్కు స్థలం, లో సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు






రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 12 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8 వ వార్డులో గల భవాని కాలనీలోని పార్క్ స్థలం, దేవాలయం స్థలం, వాటర్ ట్యాంక్ స్థలాన్ని రక్షించాలని స్థానికులు కోరడంతో కార్పోరేషన్ అధికారులు స్పందించారు. బుధవారం కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి వాణి తన బృందంతో కలిసి ఆయా ప్రాంతాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. త్వరలో పెద్ద స్థాయిలో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారి వాణి , కి భవాని కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మార్చి 22న ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహణ.....

**జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.వి. చంద్ర శేఖర్ రావు**

ఖమ్మం స్టాఫ్మార్చి 2: (అక్షరంన్యూస్)

మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం. 4/2024 ను 13 నవంబర్, 2024 న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

స్టేనో/ టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు https://khammam. dcourts. gov.in వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జనగామకలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 12: ఎస్ఆర్ఎస్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. రఘునాథపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంను కలెక్టర్ బుధవారం సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితి లభిస్తుందని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పంచాయతీరాజ్ శాఖ అధికారులపై ఉందన్నారు. లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఈ అవకాశాన్ని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు వినియోగించుకుని లబ్ది పొం దాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు, ఎంపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ గౌడ్, హజ్మత్, దీప తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివారికి అండ

**కిరణ్ అబ్బవరం హామీ**





యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.

## నూడుల్స్ తిని కాలం వెళ్లబుచ్చాం

**పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న దియామీర్జా**



కెరీర్ బిగినింగ్‌లో సవాళ్లు ఎదుర్కోవడం ఎలాంటి ఆర్టిస్ట్‌కైనా సహజమే. ఇప్పుడు ఎంత పెద్ద స్టార్ అయినా కావచ్చు కెరీర్ బిగినింగ్‌లో ఇబ్బందులు సహజంగానే ఉంటాయి. మోడలింగ్‌లోకి అడుగు పెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు నటి దియా మీర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. '2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబ సభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించి నప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని కడుపు నింపుకున్నాం. అలా చాలా రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం' అని దియామీర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మీర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మీర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' సినిమాలో ఆమె నటించారు.



# కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్

**కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ**

బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నా రంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు.నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు.
దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు.







మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.

# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు

తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయను కోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీ పడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్స్‌లు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా వసూళ్లు రాబట్టడం విశేషం.ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా





శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. '÷ట్స్ నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర



బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది కూడా రాజమౌళి స్టకరాటజీ అయి ఉండవచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప1'కు చేసిన మిస్టేక్ 'పుష్ప2' విషయంలో చేయలేదు. చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలు వేదికలపై సుదీర్ఘ ప్రసంగాలతో అలరిస్తారు. తమిళ హీరోలు సూర్య, కార్తి, విక్రమ్, ధనుష్, శివకార్తికేయన్ తదితరులు తమ సినిమా కోసం ఇక్కడికి వచ్చి సందడి చేస్తారు. ఎప్పుడూ ప్రచారానికి వెళ్లని నయనతార ఇటీవల 'మూకుతీ అమ్మన్ 2' పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలా చెప్పుకొంటూ వెళ్తే, ప్రతి నటుడు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడానికి శ్రమిస్తూనే కనిపిస్తారు.

## కోహ్లీ రికార్డ్ బ్రేక్ చేసిన హార్దిక్

హార్దిక్ పాండ్య గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే కొన్ని సందర్భాల్లో మైదానంలో మ్యాచ్ ఆడేటప్పుడు తన వింత హావాభావాలతో రకరకాల పోజులిస్తుంటాడు హార్దిక్. అలానే రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ విజయం సాధించిన తర్వాత తనకు అలవాటైన హావాభావలను ప్రదర్శిస్తూ ఫొటోకు పోజు ఇచ్చాడు హార్దిక్. ఛాంపియన్స్ ట్రోఫీతో కలిసి దుబాయ్ పిచ్‌పై ఫొటో దిగాడు. ఇప్పుడా ఫొటోనే సోషల్ మీడియాలో ఓ రికార్డును అందుకుంది.హార్దిక్ దిగిన ఆ పోజు.. కోహ్లీ రికార్డును కూడా బ్రేక్ చేసింది. గత టీ20 వరల్డ్ కప్ లో భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఆ ట్రోఫీతో కోహ్లీ ఓ ఫొటో దిగి పోస్ట్ చేయగా.. అది కేవలం ఏడు నిమిషాల్లోనే 1 మిలియన్ లైక్స్‌ను దక్కించుకుంది. కానీ, ఇప్పుడు హార్దిక్ పాండ్య దిగిన పిక్ ఆ రికార్డును బ్రేక్ చేసింది. ఆరు నిమిషాల్లోనే మిలియన్ లైక్స్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట్లో కోటీ 60 లక్షలకు పైగా లైక్స్ ను దక్కించుకుంది. దీంతో కోహ్లీ రికార్డును హార్దిక్ పాండ్య బ్రేక్ చేశాడంటూ క్రికెట్ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.కాగా, భారత్ కు ఇది మూడో ఛాంపియన్స్ ట్రోఫీ (2002, 2013, 2025) కావడం విశేషం. చివరి సారిగా గత (2017) ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు భారత్ చేరినప్పటికీ పాక్ చేతిలో ఓడిపోయింది. ఆ జట్టులో కూడా హార్దిక్ పాండ్య ఆల్‌రౌండర్ గా ఉన్నాడు. ఇక ఇప్పుడు విజేతగా నిలిచిన జట్టులోనూ పాండ్య ఉన్నాడు.



# క్రీడోదయం

# రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్





హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఓటీటీలోకి ముఫాసా: ది లయన్ కింగ్'




హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

## సన్ రైజర్స్ కొత్త జెర్సీ విడుదల



ఐపీఎల్ జోష్ మరికొన్ని రోజుల్లోనే మొదలవబోతోంది. టోర్నీలోని ఫ్రాంచైజీల సందడి మాములుగా లేదు. హైదరాబ్దా కు చెందిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తాజాగా అభిమానులకు బిగ్ సర్ప్రైజ్ ఇచ్చింది. ఈ సీజన్ కు గాను తమ జట్టు సభ్యులు ధరించే జెర్సీ ఫొటోలని తాజాగా విడుదల చేసింది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఇందుకు సంబంధించిన పోస్టును రిలీజ్ చేశారు. ఈ వీడియో క్షణాల్లో వైరలైంది. కుర్రాళ్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ నూతన జెర్సీలను ధరించి, తగ్గేదేలే అన్నట్లుగా ఫోజు పెట్టారు. ఇక ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో సోషల్ మీడియాను ఆరెంజ్ ఆర్మీ సభ్యులు షేక్ చేస్తున్నారు. దాదాపుగా గతేడాది ధరించిన జెర్సీలానే ఉంది. ఇక గతేడాది ధనాధన్ ఆటతీరుతో మైమరిపించిన సన్ రైజర్స్.. ఈ ఏడాది తన జట్టును మరింత పటిష్టం చేసుకుంది. కోర్ టీమ్ లోని చాలామంది ప్లేయర్లను రిటైన్ చేసుకున్న సన్.. ఈ ఏడాది ఇషాన్, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఆడమ్ జంపాలాంటి ప్లేయర్లను జట్టులోకి తీసుకుంది. దీంతో టీమ్ మరింత బలోపేతమైనట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# టీమ్ ఇండియాపై సర్వత్రా ప్రశంసలు


- 25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న భారత్
- సీనియర్ల రాణింపుతో విమర్శకుల నోళ్లకు మూతలు



దుబాయ్ వేదికగా జరిగిన ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ పోరులో కివీస్ జట్టును మట్టి కరిపించి ఛాంపియన్స్ ట్రోఫీను మూడోసారి ముద్దాడింది టీమ్ ఇండియా. లీగ్ దశ నుంచి నాకౌట్ వరకు ఒక్క మ్యాచ్ ఓడిపోకుండా కప్ గెల్చుకుంది. 25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న టీమ్ ఇండియాను నిశితంగా గమనిస్తే ఓ అరుదైన ఫీట్ సాధించిందని చెప్పాలి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 చేజిక్కించుకున్న టీమ్ ఇండియాలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. వయసు మళ్లింది..ఇక రిటైర్మెంట్ అవసరమనే ట్రోలింగ్‌కు చెక్ చెప్పడమే కాకుండా ఆ సీనియర్లే మ్యాచ్‌ను గెలిపించారు. టోర్నీ మొత్తం బౌలర్లతో ఆధిపత్యంగా సాగింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఫామ్‌లో రావడమే కాకుండా ముగ్గురూ మూడు నాలుగు సందర్భాల్లో జట్టును ఆదుకున్నారు. ఎంతైనా సీనియార్టీ పనిచేస్తుందని రుజువు చేశారు. అందరి నోళ్లకు మూతలు వేశారు. ఇదంతా ఓ ఎత్తైతే టోర్నీలో ఏ ఇతర జట్టుకు లేని ప్రత్యేకత టీమ్ ఇండియాలో ఉంది. అదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకున్న టీమ్ ఇండియాలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. టీమ్ ఇండియా ప్లేయింగ్ 11లో 10 మంది ఆటగాళ్ల వయస్సు 30 ఏళ్లు దాటి ఉంది. ఐసీసీ టోర్నమెంట్ గెలిచిన ఓల్డ్ టీమ్‌గా భారత జట్టు నిలిచిందని చెప్పవచ్చు. ఎందుకంటే మరే ఇతర జట్టులోనూ ఇంతమంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు లేరు. టీమ్ ఇండియా తరపున ఆడిన ప్లేయింగ్ 11లో పది మంది వయస్సు మూడు పదులు దాటి ఉండటం విశేషం. ఒక్క శుభమన్ గిల్ ఒక్కడే 27 ఏళ్ల వయస్సు కలిగినవాడు. మరో 23 ఏళ్ల హర్షిత్ రాణా ఉన్నాడు కానీ మొదటి మ్యాచ్ తరువాత అతను 33 ఏళ్ల వరుణ్ చక్రవర్తితో రీప్లేస్ అయ్యాడు. ఇక ఈ టోర్నీకు ఎంపికై ఒక్క మ్యాచ్ ఆడని 30 ఏళ్ల వయస్సులోబడి ఉన్నవారిలో రిషభ్ పంత్ , అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. వీరిలో రిషభ్ పంత్ వయస్సు 27 , అర్షదీప్ సింగ్ 26 ఏళ్లు కాగా, వాషింగ్టన్ సుందర్ వయస్సు 25 ఏళ్లు. కానీ ఈ ముగ్గురు ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ ఆడలేదు. ప్లేయింగ్ 11లో ఏకంగా 10 మంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు కావడం గమనార్హం. 30 ఏళ్లు దాటిన ఇంతమంది కలిగిన జట్టు ఐసీసీ టోర్నీ గెలవడం కూడా ఇదే తొలిసారి కావచ్చు. వయస్సు చెప్పుకోడానికే కానీ ఆటకు కాదని నిరూపించారు.

# ఆర్సీబీ చేతిలో ముంబై ఓటమి

- ఎలిమినేటర్లో గుజరాత్ తో ముంబై ఢీ
- నేరుగా ఫైనల్లోకి ప్రవేశించిన ఢిల్లీ



ఊహించిన ఫలితమే వచ్చింది. డబ్ల్యూపీఎల్ లీగ్ దశలో రెండుసార్లు ఫైనలిస్టు ఢిల్లీ క్యాపిటల్స్ ఆధిపత్యం కొనసాగుతోంది. వరుసగా మూడో సీజన్ లోనూ నేరుగా టోర్నీ ఫైనల్లోకి ప్రవేశించింది. మంగళవారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేతిలో 11 పరుగులతో ముంబై ఇండియన్స్ ఓడిపోవడంతో ఢిల్లీ నేరుగా ఫైనల్లోకి ప్రవేశించింది. తాజా పరాజయంతో ఎలిమినేటర్ స్థాయికి ముంబై ఇండియన్స్ పడిపోయింది. గురువారం జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ తో ముంబై తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు శనివారం జరిగే టోర్నీ ఫైనల్లో ఢిల్లీతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ రెండు మ్యాచ్ లు ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో జరుగుతాయి. ఇక తాజాగా జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు సాధించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన ఆర్సీబీ బ్యాటర్లు.. బ్యాటింగ్ కు స్వర్గధామమైన ఈ పిచ్ పై పరుగుల పండుగ చేసుకున్నారు. ముఖ్యంగా కెప్టెన్ స్మృతి మంధాన ఫ్యాబ్యులస్ ఫిఫ్టీ (37 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టచ్ లోకి వచ్చి, ఫామ్ చాటుకుంది. బౌలర్లలో హీలీ మథ్యూస్ కు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో ముంబై.. 20 ఓవర్లు ఆడి, కేవలం 9 వికెట్లకు 188 పరుగులకు పరిమితమైంది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ మెరుపు ఫిఫ్టీ (35 బంతుల్లో 69, 9 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో స్నేహ్ రాణా మూడు వికెట్లతో రాణించింది.

# రాహుల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ ఆఫర్


**నో చెప్పిన కేఎల్ రాహుల్**



ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కెఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కెప్టెన్సీకి నో చెప్పాడు. కెఎల్ రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఐపీఎల్ కెప్టెన్సీకి సంబంధించినది. ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ ఆఫర్‌ను రాహుల్ తిరస్కరించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రాహుల్‌కు కెప్టెన్సీని ఆఫర్ చేసిందని, దానిని అతను అంగీకరించలేదని నివేదిక పేర్కొంది. కెఎల్ రాహుల్ కెప్టెన్సీ ఆఫర్‌ను తిరస్కరించాడు. ఆటగాడిగా జట్టుకు మరింత సహకారం అందించాలనుకుంటున్నానని చెప్పాడు. కెఎల్ రాహుల్ జట్టు కెప్టెన్సీకి నిరాకరించిన తర్వాత, ఇప్పుడు అక్షర్ పటేల్ ఢిల్లీ ఫ్రాంచైజీకి నాయకత్వం వహించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే కెప్టెన్సీ ఈ రెండు పేర్ల మధ్యే జరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు బిడ్డింగ్ చేసి కేఎల్ రాహుల్‌ను కొనుగోలు చేసింది. రాహుల్‌కు గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 2020-21లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా, 2022 నుండి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అతను ఢిల్లీలో చేరినప్పుడు కెప్టెన్సీ రేసులో అతడి పేరు ముందంజలో ఉంది. ఇప్పుడు రాహుల్ ఆటగాడిగా మాత్రమే ఆడాలనుకుంటున్నట్లు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఢిల్లీకి కూడా పని చేస్తుంది. ఐపీఎల్‌లో అత్యంత స్థిరంగా రాణిస్తున్న ఆటగాళ్లలో రాహుల్ ఒకరు. 2018 నుండి 2024 వరకు ఆడిన 7 ఐపీఎల్ సీజన్లలో 6 లో తను 500 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేశాడు. రాహుల్ కెప్టెన్ కాకపోతే అక్షర్ కెప్టెన్ కావడం ఖాయం. కానీ సమస్య ఏమిటంటే రాహుల్ లాగా అతనికి ఐపీఎల్‌లో కెప్టెన్సీ అనుభవం పెద్దగా లేదు. ఆటగాడిగా అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండింటితోనూ చాలాసార్లు తనను తాను నిరూపించుకున్నారు. కానీ అతను ఇంకా కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ అతనికి ఆ అవకాశం ఇస్తుందేమో చూడాలి.

# ఆడవారిని నిందించడం ఫ్యాషన్ అయింది

**ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్**



టీమ్ ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడిపోతున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో తరచూ వీరు వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల వీరికి విడాకులు మంజూరైనట్టు వార్తలు వచ్చాయి. కానీ అవి నిజం కాదని.. విడాకుల వ్యవహారం ఇంకా కోర్టు పరిధిలోనే ఉందని ధనశ్రీ వర్మ లాయర్ వివరణ ఇవ్వడంతో ఆ వార్తలకు బ్రేక్ పడింది. ఇక ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను చాహల్ ఓ అమ్మాయితో కలిసి వీక్షించడం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. ఒకవైపు దేశమంతా టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన సంబరాల్లో ఉంటే.. మరోవైపు క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ గురించి కూడా అంతే చర్చ నడుస్తోంది. దీనికి కారణం చాహల్ సోషల్ మీడియా స్టార్, రేడియో జాకీ మహవష్‌తో జంటగా కనిపించాడు. దీంతో చాహల్-వర్మ విడిపోవడానికి ఈ అమ్మాయే కారణం అని రూమర్లు మొదలయ్యాయి. స్టేడియంలో ఇద్దరూ ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మహిళలను నిందించడం ఎప్పుడూ ఫ్యాషనే అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్టుకు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. విడాకుల వార్తల విషయంలో తనపై వస్తున్న ట్రోల్స్‌కు ఆమె ఇలా స్పందించారంటూ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం ధనశ్రీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. చాహల్, ధనశ్రీ 2020లో వివాహం చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు ధనశ్రీ.. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరించేవారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సోషల్ మీడియాలో వీరిద్దరూ ఒకరిని ఒకరు అన్‌ఫాలో చేసుకోవడం. ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పేరును తీసేయడంతో వీరు విడాకులు తీసుకోబోతున్నారంటూ రూమర్స్ వ్యాపించాయి. అంతేకాదు ధనశ్రీ, చాహల్ జంట ఇటీవల కోర్టుకు హాజరైనట్టు కథనాలు వచ్చాయి. వీరిద్దరికి 45 నిమిషాలు పాటు కౌన్సిలింగ్ ఇచ్చిన జడ్జి విడిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారని.. పరస్పర అంగీకారంతో జడ్జి విడాకులకు ఆమోదం తెలిపినట్టు తెలిసింది. ధనశ్రీ భరణంగా రూ.60 కోట్లు డిమాండ్ చేసినట్టు వార్తలు వినిపించాయి. ఈ వార్తలపై స్పందించిన ధనశ్రీ లాయర్.. న్యాయపరమైన ప్రక్రియపై అప్పుడే మాట్లాడడం సరికాదని.. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందన్నారు. కథనాలు రాసేముందు వాస్తవాలు తెలుసుకోవాలని.. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయకూడదని అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609